



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :131 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 13 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :131 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 13 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur





# పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్... ప్రారంభించిన సీఎం చంద్రబాబు



- తిరుపతి జిల్లా తిరుచానూరులో సీఎం చంద్రబాబు పర్యటన
- ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ పథకం ప్రారంభం
- మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని చంద్రబాబు వెల్లడి
- కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతి జిల్లా తిరుచానూరులో పర్యటించారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా నేచురల్ గ్యాస్ సరఫరాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో, సీఎన్ జీ వాహనాలను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఇంధనం విషయంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని అన్నారు. స్వచ్ఛమైన పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ అందిస్తామని పేర్కొన్నారు. ఇప్పటికే ఐదు రాష్ట్రాల్లో ఏజీ అండ్ పి ప్రథమ్-థింక్ గ్యాస్ సరఫరా అమల్లో ఉందని తెలిపారు. పైప్ లైన్ ద్వారా ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 2014-19 మధ్యే ప్రణాళికలు సిద్ధం చేసినట్టు చంద్రబాబు వెల్లడించారు. 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించినట్టు వివరించారు. ఇంటింటికీ గ్యాస్ సరఫరా కోసం 5 కంపెనీలను సంప్రదించామని చెప్పారు. గ్యాస్ పైప్ లైన్ ను మొదట రాయలసీమ జిల్లాలకు విస్తరిస్తామని తెలిపారు. ఏపీకి పుష్కలంగా సహజ వనరులు ఉన్నాయని, ఏపీలో ఉత్పత్తి అయ్యే గ్యాస్ ను ఇతర రాష్ట్రాల్లో వాడుతున్నారని పేర్కొన్నారు. క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ దిశగా ప్రపంచం అడుగులు వేస్తోందని, ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్ గా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, భవిష్యత్ లో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తుల ఎగుమతి కూడా చేస్తామని చెప్పారు.

## కుటుంబ సమేతంగా నారావారిపల్లెకు మంత్రి నారా లోకేశ్

- ప్రతి ఏటా సంక్రాంతి వేళ సొంతూరుకు నారా ఫ్యామిలీ
- హైదరాబాద్ నుంచి తిరుపతి వచ్చిన లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్
- ఘనస్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



**పెన్ పవర్ డెస్క్:** సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు ప్రతి ఏడాది సంక్రాంతి పండుగను తమ స్వగ్రామం నారావారిపల్లెలో జరుపుకుంటారు. పూర్తి సంప్రదాయబద్ధంగా భోగి, సంక్రాంతి వేడుకలు జరుపుకుంటారు. చంద్రబాబు ఇప్పటికే తిరుపతి చేరుకోగా, మంత్రి నారా లోకేశ్ కూడా కుటుంబ సమేతంగా ఈ సాయంత్రం హైదరాబాద్ నుంచి తిరుపతి వచ్చారు. ఇండిగో విమానంలో వచ్చిన లోకేశ్, నారా బ్రాహ్మణి, దేవాన్ష్ లు రేణిగుంట ఎయిర్ పోర్టు నుంచి రోడ్డుమార్గం ద్వారా

వివరాలు 2లో..

## పీ-4 విధానంలో భాగస్వాములవ్వండి



**పెన్ పవర్ డెస్క్:** ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారు పీ-4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్ షిప్) విధానంలో భాగస్వా ములు కావాలని ముఖ్య మంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలని ఆకాంక్షించారు. మనం, మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండటమే పండుగ అని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగిపోయి, సమాజంలో

వివరాలు 2లో..

## సంక్రాంతి జోష్.. ఆత్రేయపురంలో కేరళ తరహా పడవ పోటీలు



**పెన్ పవర్ డెస్క్:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో కేరళ తరహాలో పడవ పోటీలు నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరిం చుకుని ఎమ్మెల్యే సత్యానందరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. దీంతో పాటు ఈత పోటీలు నిర్వహించారు. వీటిని తిలకించేందుక పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివ చ్చారు. ఆత్రేయపురంలోని ప్రధాన పంట కాల్వలో ఈ పోటీలు జరుగుతున్నాయి.

## ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్... ముగ్గురు నక్సల్స్ మృత్యువాత



- బీజాపూర్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు
- ఘటనా స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలు గుర్తింపు
- ఇంకా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

**పెన్ పవర్ డెస్క్:** ఛత్తీస్‌గఢ్‌లో ఆదివారం మరో ఎన్‌కౌంటర్ జరిగింది. బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావో యిస్టులు మృతి చెందారని పోలీసులు ప్రకటించారు. ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల సంయుక్త బృందం యాంటీ-నక్సలైట్ ఆపరేషన్ చేపట్టిందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్‌టీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫోర్స్‌కు చెందిన సిబ్బంది ఉమ్మడిగా ఈ ఆపరేషన్ నిర్వహించారని, సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని

వివరాలు 2లో..



'భోగ భాగ్యాలనిచ్చే భోగి సరదానిచ్చే సంక్రాంతి కమ్మని కనుమ' కొత్త సంవత్సరంలో కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ..
మీకు, మీ కుటుంబ సభ్యులకు
భోగి శుభాకాంక్షలు

## సంక్రాంతికి చలో.. హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ



**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్, చౌటుప్పల్ గ్రామీ ణం: సంక్రాంతి పండగ నేపథ్యం లో హైదరాబాద్ నగరవాసులు సొంతూళ్ల బాట పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగుతోంది. చౌటుప్పల్

వివరాలు 2లో..

## కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత

- కెనడా ప్రధాని పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించిన జస్టిన్ ట్రూడో
- ప్రధాని పదవి రేసులో అనిత ఇందిరా ఆనంద్
- అనూహ్యరీతిలో పోటీ నుంచి వైదొలగిన అనిత
- ఇకపై ఎంపీగా కూడా పోటీచేయబోనని వెల్లడి



వివరాలు 2లో..

## దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్



- ఓ స్థల వివాదంలో నాంపల్లి కోర్టు ఆదేశాలు
- వెంకటేశ్, రానా, తదితరులపై కేసు
- పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన ఫిలిం నగర్ పోలీసులు

**పెన్ పవర్ డెస్క్:** డెక్కన్ కిచెన్ హోటల్ వివాదంలో సినీ హీరో దగ్గుబాటి వెంకటేశ్ కుటుంబంపై కేసు నమోదైంది. ఈ కేసు ఎఫ్ఐఆర్ లో విక్టరీ వెంకటేశ్ ను ఏ2గా పేర్కొన్నారు. నందకుమార్ అనే వ్యక్తికి, దగ్గుబాటి కుటుంబానికి డెక్కన్ కిచెన్ హోటల్ స్థలం విషయంలో వివాదం నడుస్తోంది. 2022లో జీహెచ్ఎంసీ సిబ్బంది, బౌన్సర్లతో కలిసి దగ్గుబాటి కుటుంబం ఈ హోటల్ ను కొంతమేర ధ్వంసం చేసింది. నందకుమార్ దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో... ఆ స్థలంలో ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని, యథాతథ

వివరాలు 2లో..

## ఎన్నికలంటేనే భయం వేస్తోంది



**పెన్ పవర్ డెస్క్:** రాష్ట్ర విభజన జరిగి పదేళ్లయినా ఇంకా సమస్యలున్నాయని మాజీ సీఎం, భాజపా నేత కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. విజయవాడలో హైకోర్టు న్యాయవాది రవితేజ ఆధ్వర్యంలో నిర్వహిం చిన 'సంక్రాంతి

వివరాలు 2లో..

## మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత



**పెన్ పవర్ డెస్క్:** రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిన్నారికి సాయం అందించి హోం మంత్రి అనిత మానవత్వం చాటుకున్నారు. ఆదివారం పాత గాజువాక జంక్షన్‌లో ఓ ద్విచక్రవాహనాన్ని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఓ చిన్నారి గాయపడింది. అదే సమయంలో అటుగా వెళ్తున్న హోం మంత్రి అనిత కాన్వా య్‌ను ఆపి.. ప్రమాద బాధితులకు సాయం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

వివరాలు 2లో..

## మీరు ఆ పని చేయండి.. వచ్చే ఎన్నికల్లో పోటీ చెయ్యను

### బీజేపీకి కేజ్రీవాల్ ఛాలెంజ్



**పెన్ పవర్ డెస్క్:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే ఢిల్లీలోని మురికివాడలను కూల్చేస్తోం దని ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం కేజ్రీవాల్ ఆరోపించారు. కేజ్రీవాల్ మురికివా డలు నిర్మిస్తానని చెప్పి.. విలాసవంతమైన శీష్ మహల్ నిర్మించుకున్నాడని కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు కేజ్రీ కౌంటర్ ఇచ్చారు. ఆదివారం (జనవరి 12) షకుర్ బస్తీలోని మురికివాడలను కేజ్రీవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీకి మురికివాడలంటే ప్రేమ లేదు.. అది సంపన్నుల పార్టీ.. వాళ్లకు మురికివాడల వాళ్లతో సంబంధం ఏంటి..? అని ప్రశ్నించారు. బీజేపీ నేతలు మురికివాడల ప్రజలను కీటకాలుగా పరిగణిస్తారని ఆరోపించారు. ఎన్నికల ముందు మాత్రమే మురికివాడల సమస్యల గురించి వాళ్లు మాట్లాడుతారని.. ఆ తర్వాత వారు మురికివాడల భూములు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఫ్యాన్ స్పీడ్ కు చెక్

ఇటీవల విశాఖపట్నంలో జరిగిన సభలో మోదీని ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు నిజమేననిపిస్తుంది. మీ స్కూల్.. నా స్కూల్ ఒకటేనని చంద్రబాబు అన్నది అభివృద్ధి.. విజన్ గురించి. అయితే ప్రత్యర్థిని కట్టడి చేయడానికి దూరం చేయడంలో కూడా ఇద్దరి స్కూలు ఒకటే. మోదీ మంత్రాంగంతోనే నేడు అనేక రాష్ట్రాల్లో కమలం పార్టీ జెంగా ఎగురగలిగింది. ఏ ఎన్నిక జరిగినా అది బీజేపీ ఖాతాలో పడటం సర్వసాధారణమయింది. జనాలకు కూడా ఇది పెద్దగా ఆశ్చర్య పోవాల్సిన పనిలేకుండా పోయింది. ఎందుకంటే ముందుగానే బీజేపీ విజయాన్ని అంచనా వేసుకుంటున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే సిలబస్ ను పాటిస్తున్నట్లే కనిపిస్తుంది. ప్రత్యర్థులు బలంగా ఉన్న చోట వీక్ చేయడం లక్ష్యంగ్ష పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. పైకి ఎవరికీ ఇది అర్థం కాకపోయినా లోతుగా అధ్యయనం చేసే రాజకీయ విశ్లేషకులకు మాత్రం ఇది సులువుగానే అర్థమవుతుంది.

**ఎప్పుడు ఎన్నికలు వచ్చినా...?**

ఎన్నికలు ఎప్పుడు జరిగినా తిరిగి కూటమి అధికారంలోకి రావాలన్నది చంద్రబాబు ఆలోచన. అందుకు మూడు పార్టీలూ కలసి పోటీ చేస్తాయి. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ లో జగన్ బలమైన శత్రువు. జగన్ ను అంత తేలిగ్గా చంద్రబాబు అంచనా వేయరు. ఎందుకంటే 2024 ఎన్నికల్లోనూ జగన్ ఒంటరిగా పోటీ చేసి 40 శాతం ఓట్లు తెచ్చుకున్నారంటే ఆషామాషీ కాదన్న సంగతి నలభై ఐదేళ్ల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబుకు తెలియంది కాదు. ఐదు శాతం ఓట్లు పెరిగినా సీట్లు గల్లంతవుతాయి. అందుకే జగన్ కు బలమైన ప్రాంతాల్లో చంద్రబాబు ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఇందుకోసం ప్రత్యేక స్ట్రాటజీలతో చంద్రబాబు వెళుతున్నట్లే కనిపిస్తుంది. ఒకవైపు పాలనను గాడిలో పెడుతూనే మరొక వైపు జగన్ ను మరింత బలహీనం చేసే ప్రయత్నంలో చంద్రబాబు నిరంతరం స్కెచ్ వేస్తుంటారన్నది కాదనలేని వాస్తవం.

**పవన్ ను ప్రయోగించి...**

అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ను ప్రయోగించినట్లు సమాచారం. జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు యువతలోనూ, సామాజికవర్గంలోనూ బలమైన పట్టుంది. రాయలసీమలో జగన్ బలం తక్కువేమీ కాదు. అక్కడ రెడ్డి సామాజికవర్గం ఎక్కువ కావడంతో పాటు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానంతో పాటు టీడీపీ వ్యతిరేక ఓట్ల శాతం ఒకింత ఎక్కువగానే ఉన్నాయి. కానీ గత ఎన్నికల్లో ఎప్పుడూ లేని విధంగా రాయలసీమలోనూ కూటమి అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి పవన్ కల్యాణ్ కూడా ఒక కారణమని ఆయన నమ్ముతున్నారు. అందుకే జగన్ సొంత జిల్లా అయిన కడపలోనే కేవలం వైసీపీని మూడు సీట్లకే పరిమితం చేయగలిగామన్నా, ఎన్నడూ గెలవని సీట్లను గెలుచుకున్నా, సుదీర్ఘకాలం తర్వాత నియోజకవర్గాలను సొంతం చేసుకున్నా అందులో పవన్ కల్యాణ్ పాత్ర ఎక్కువగా ఉందని చంద్రబాబు విశ్వసిస్తున్నారు.

**బలిజ సామాజికవర్గం ఓట్లను...**

అందుకే రాయలసీమపై పవన్ కల్యాణ్ ను చంద్రబాబు ప్రయోగించినట్లే కనపడుతుంది. పవన్ కల్యాణ్ పర్యటించకున్నా ఉభయ గోదావరి జిల్లాల్లో కూటమి బలంగా ఉంటుంది. ఇక కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలలో తెలుగుదేశం పార్టీ పట్టు సడలదు. ఇక రాయలసీమలో దాదాపు యాభై రెండు నియోజకవర్గాల్లో అత్యధిక స్థానాలను సొంతం చేసుకోవాలంటే అంత సులువు కాదు. జగన్ ను దెబ్బకొట్టాలంటే అక్కడ ఉన్న మరో బలమైన సామాజికవర్గం బలిజలను తమవైపునకు తిప్పుకోవాలి. అందుకే పవన్ కల్యాణ్ తరచూ కడప, కర్నూలు జిల్లాల్లో పర్యటిస్తున్నారని చెబుతున్నారు. చంద్రబాబు సూచనల మేరకే పవన్ కల్యాణ్ సీమ జిల్లాల్లో పర్యటనలు చేస్తున్నారని సమాచారం. కడపలో కూడా క్యాంప్ కార్యాలయం ప్రారంభిస్తానని పవన్ కల్యాణ్ చేసిన ప్రకటన వెనక కూడా ఇదే ప్రధాన కారణం అని అంటున్నారు. మొత్తం మీద చంద్రబాబు స్కూలులో సిలబస్ మారినట్లే కనిపిస్తుంది.

# కెనడా ప్రధాని రేసు నుంచి తప్పుకున్న భారత సంతతి మహిళ అనిత

**పెన్ పవర్ డెస్క్:**కెనడా రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ప్రధాని పదవి రేసు నుంచి తప్పుకుంటున్నట్టు భారత సంతతి మహిళా నేత, ప్రస్తుత రవాణా శాఖ మంత్రి అనిత ఇందిరా ఆనంద్ ప్రకటించారు. ఇటీవల ప్రధాని పదవి నుంచి తప్పుకుంటున్నట్టు జస్టిన్ ట్రూడో ప్రకటించిన సంగతి తెలిసిందే. దాంతో తదుపరి ప్రధాని రేసులో అనిత కూడా ఉన్నారు. పీఎం రేసులో తుది ఐదు మంది నేతల్లో ఆమె ఒకరు.

ఇప్పుడు అనూహ్య రీతిలో ఆమె రేసు నుంచి వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. అంతేకాదు, మళ్లీ ఎంపీగా పోటీ చేయనని సంచలన ప్రకటన చేశారు. భవిష్యత్తులో విద్యారంగంలో సేవలు అందించాలని కోరుకుంటున్నానని అనిత తెలిపారు. తదుపరి ఎన్నికలు జరిగే వరకు పదవీ బాధ్యతల్లో కొనసాగుతానని వెల్లడించారు. 57 ఏళ్ల అనిత ఆనంద్ తమిళ, పంజాబీ మూలాలున్న వ్యక్తి. ఆమె తండ్రి తమిళనాడుకు చెందిన డాక్టర్, తల్లి పంజాబ్ కు చెందిన మహిళ. అనిత 2019లో కెనడాలోని ఓక్ విల్లే పార్లమెంటు స్థానం నుంచి గెలుపొందారు. ట్రూడో క్యాబినెట్ లో తొలుత ప్రజా సేవల మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రవాణా మంత్రిగా బాధ్యతలు అందుకున్నారు.

# ఎన్నికలంటేనే భయం వేస్తోంది

- మొదటి పేజీ తరువాయి

ఆత్మీయ కలయిక' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలు నీటి వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. దేశంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిం దన్నారు. ఎన్నికలంటే భయం వేస్తోందని.. రానున్న రోజుల్లో పోటీ చేయలేమని వ్యాఖ్యానించారు. డబ్బు లూటీ చేసే వాళ్లు కొందరు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని.. ప్రజలు వారికి ఓట్లు కూడా వేస్తున్నారని చెప్పారు. నాయకులు, అధికారులు కలిసి పంపకాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఏ పార్టీలో ఉన్నా వ్యక్తిగా తాను మారలేదన్నారు.

పేదవారికి సాయం చేసే లక్ష్యంతో ఉన్నట్లు చెప్పారు. దేశ అభివృద్ధి కోసం భాజపా (%దీఙ్రీ%) కృషి చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్, విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న హోం మంత్రి అనిత

- మొదటి పేజీ తరువాయి

దగ్గరుండి వారిని ఆస్పత్రికి పంపించారు. హోం మంత్రి స్పందించడంతో ట్రాఫిక్ పోలీసులు కూడా వెంటనే అప్రమత్తయ్యారు.

# పీ-4 విధానంలో భాగస్వాములవ్వండి

- మొదటి పేజీ తరువాయి

ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని తాను మనస్ఫూర్తిగా నమ్ముతున్నానన్నారు. ఇందులో భాగంగా ప్రతిపాదించిన పీ-4 విధానంలో భాగస్వాములు కావాలన్నారు. ఆరోగ్య, ఆదాయ, ఆనంద రాష్ట్రం కోసం సంకల్పం తీసుకుందామని కోరుతూ పీ4 విధాన పత్రాన్ని విడుదల చేశారు.

# దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు... ఏ2గా విక్టరీ వెంకటేశ్

- మొదటి పేజీ తరువాయి

స్థితిని కొనసాగించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ... గతేడాది జనవరిలో దగ్గుబాటి ఫ్యామిలీ ఆ హోటల్ ను పూర్తిగా నేలమట్టం చేసింది. దాంతో నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు.

నిన్న నందకుమార్ పిటిషన్ ను విచారించిన కోర్టు... దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. అంతేకాకుండా, హైకోర్టు ఆదేశాల ఉల్లంఘనపైనా చర్యలు తీసుకోవాలని పోలీసులకు స్పష్టం చేసింది. నాంపల్లి కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో...

ఫిలింనగర్ పోలీసులు దగ్గుబాటి ఫ్యామిలీపై 448, 452, 458, 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ లో ఏ1గా దగ్గుబాటి సురేశ్, ఏ2గా వెంకటేశ్, ఏ3గా దగ్గుబాటి రానా, ఏ4గా దగ్గుబాటి అభిరామ్ లను పేర్కొన్నారు.

# కుటుంబ సమేతంగా నారావారిపల్లెకు మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

నారావారిపల్లె బయల్దేరారు. కాగా, లోకేశ్ కు ఎయిర్ పోర్టు వద్ద టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు స్వాగతం పలికారు. కూటమి నేతలను చూడగానే లోకేశ్... బాగున్నారా అంటూ ఆప్యాయంగా పలకరించారు.

# మీరు ఆ పని చేయండి.. వచ్చే ఎన్నికల్లో పోటీ చెయ్యను

- మొదటి పేజీ తరువాయి

లాక్కుంటారని నిప్పులు చెరిగారు. కేంద్రంలో పదేళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ మురికివాడలను విస్మరించి, ఓట్ల కోసం కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారిపై కపట ప్రేమ చూపిస్తోందని ఫైర్ అయ్యారు. "మీకు సవాల్ చేస్తున్నా.. మురికివాడల ప్రజలపై మీరు పెట్టిన కేసులన్నీ ఉపసంహరించుకోండి. ఏ భూమి నుండి వాళ్లను వెళ్లగొట్టారో అదే భూమిలో వారందరికీ ఇళ్లు ఇస్తామని కోర్టులో అఫిడవిట్ సమర్పించండి. బీజేపీ ఈ పని చేస్తే వచ్చే నేను ఎన్నికల్లో పోటీ చేయను" అని బీజేపీ కేజ్రీవాల్ ఛాలెంజ్ విసిరారు. గత ఐదేళ్లలో బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మురికివాడల నివాసుల కోసం కేవలం 4,700 ఫ్లాట్‌లను మాత్రమే నిర్మించిందని.. ఆ పార్టీ తీరుతో నగరంలోని 4 లక్షల మురికివాడల కుటుంబాలు అల్లాడిపోతున్నాయని పేర్కొన్నారు. బీజేపీ ఈ వేగంతో మురికివాడల్లో నివసించే వారందరికీ గృహాలను అందించడానికి 1,000 సంవత్సరాలు పడుతుందని సెటైర్ వేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్నికలు ముగిసిన వెంటనే మురికివాడలను కూల్చివేయడానికి మార్గం సుగమం చేశారని ఆరోపించారు. మురికివాడల ఆక్రమిత భూములను రైల్వే శాఖ ఇప్పటికే టెండర్లు వేసిందని.. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను కూల్చేస్తోందని ఆరోపించారు.

# అంత అహంకారం మంచిది కాదు: సీఎం స్టాలిన్ పై గవర్నర్ ఫైర్

### తమిళనాడు సర్కారుకు, గవర్నర్ కు మధ్య మాటల యుద్ధం

### స్టాలిన్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించిన గవర్నర్

### దేశాన్ని, రాజ్యాంగాన్ని గౌరవించని నేత అంటూ స్టాలిన్ పై గవర్నర్ విమర్శలు

తమిళనాడులో డీఎంకే ప్రభుత్వానికి, రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవికి మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. తమిళనాడు అభివృద్ధిని చూస్తుంటే గవర్నర్ కు మింగుడుపడడంలేదని, ఇటీవల అసెంబ్లీకి వచ్చి కూడా ప్రసంగించకుండా వెళ్లిపోయారని సీఎం స్టాలిన్ ఆరోపించారు. గవర్నర్ చర్యలు చిన్న పిల్ల చేష్టల్లా ఉన్నాయని విమర్శించారు. ఈ నేపథ్యంలో, గవర్నర్ ఆర్ఎన్ రవి కూడా మాటల్లో పదును పెంచారు. తమిళనాడు రాజ్ భవన్ సోషల్ మీడియా ఖాతా నుంచి ఘాటైన ట్వీట్ వెలువడింది.

జాతీయ గీతాన్ని గౌరవించాలని, రాజ్యాంగం పేర్కొంటున్న ప్రాథమిక విధులను పాటించాలని చెబితే దాన్ని అసంబద్ధమని, చిన్న పిల్లల చేష్టలు అని సీఎం స్టాలిన్ మాట్లాడుతున్నారని ఆ ట్వీట్ లో మండిపడ్డారు. దేశమే సర్వోన్నతమైనది, రాజ్యాంగమే అత్యున్నత విశ్వాసం అనే విషయాలను గ్రహించకుండా... భారత్ ను ఓ దేశంగా గుర్తించని రీతిలో, దేశ రాజ్యాంగాన్ని కూడా అగౌరవపరుస్తున్నారంటూ స్టాలిన్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. అంత అహంకారం మంచిది కాదు అని గవర్నర్ ఆర్ఎన్ రవి హితవు పలికారు. ఇటీవల నూతన సంవత్సరాది సందర్భంగా తమిళనాడు అసెంబ్లీ తొలి సమావేశం వేళ... జాతీయగీతం ఆలపించలేదన్న కారణంతో గవర్నర్ ఆర్ఎన్ రవి ప్రసంగించకుండానే వెళ్లిపోయారు. దాంతో, రాజ్ భవన్ కు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు మరింత ముదిరాయి.

# సంక్రాంతికి చలో.. హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ

- మొదటి పేజీ తరువాయి

మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఇక్కడ అరకిలోమీటరు మేర ట్రాఫిక్ నిలిచింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలను 12 గేట్ల ద్వారా టోల్ సిబ్బంది పంపిస్తున్నారు. ఏపీ నుంచి హైదరాబాద్ వచ్చే వాటి కోసం 4 గేట్లు కేటాయించారు. రైళ్లలో రిజర్వేషన్ దొరక్కపోవడం, ప్రైవేటు బస్సుల్లో ఛార్జీలు భారీగా ఉండటంతో కొంత మంది బైక్‌లు, కార్లలో వెళు_న్నారు. ఆదివారం వేకువజాము నుంచే హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రద్దీ నెలకొంది. మరోవైపు ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లలో రద్దీ పెరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే మార్గంలో వాహనాలు కిక్కిరిశాయి. నగరం నుంచి జిల్లాలకు వెళ్లే మార్గాల్లోనూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్లు, ఎల్బీనగర్ కూడలిలో ప్రయాణికుల రద్దీ నెలకొంది.

# రేణిగుంట ఎయిర్ పోర్టులో చంద్రబాబును కలిసిన టీటీడీ ఛైర్మన్... పలు సూచనలు చేసిన సీఎం

### తిరుపతి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన

### ఎయిర్ పోర్టులో సీఎంకు స్వాగతం పలికిన బీఆర్ నాయుడు తదితరులు

### టీటీడీలోని అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్న చంద్రబాబు

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ తిరుపతి జిల్లాలో పర్యటించారు. రేణిగుంట విమానాశ్రయంలో సీఎం చంద్రబాబును టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కలిశారు. చంద్రబాబుకు స్వాగతం పలికిన అనంతరం... ఆయనతో పలు అంశాలపై చర్చించారు. ఇటీవల తిరుపతిలో టోకెన్ జారీ కేంద్రాల వద్ద తొక్కిసలాటలో

మరణించిన భక్తుల కుటుంబాలకు, క్షతగాత్రులకు పరిహారం అందించేందుకు పాలకమండలి సభ్యులతో కమిటీ ఏర్పాటు చేశామని చంద్రబాబుకు వివరించారు. బాధితులకు పరిహారం అందిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడికి పలు సూచనలు చేశారు. సామాన్య భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. టీటీడీలోని అన్ని అంశాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని బీఆర్ నాయుడికి ప్రత్యేకంగా సూచించారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో ఎన్‌కౌంటర్... ముగ్గురు నక్సల్స్ మృత్యువాత

- మొదటి పేజీ తరువాయి

సుందర్‌రాజ్ వివరించారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలంలో ఆటోమేటిక్ ఆయుధాలు, పేలుడు పదార్థాలను గుర్తించామని తెలిపారు. చనిపోయిన ముగ్గురు మావోయిస్టులు యూనిఫామ్‌లో ఉన్నారని వివరించారు.

కాగా, ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్నాయి. గతేడాది నవంబర్ నుంచి నక్సల్స్ ఏరివేత ఆపరేషన్లు జోరుగా కొనసాగుతున్నాయి. 2025లో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో కలిపి ఇప్పటికే 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. నారాయణపూర్, దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దుల్లో అటవీప్రాంతంలో మూడు రోజులపాటు జరిగిన యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో ఇద్దరు మహిళలు సహా ఐదుగురు నక్సల్స్ చనిపోయారు. జనవరి 6న ఈ ఆపరేషన్ ముగిసింది. ఇక జనవరి 9న సుక్మా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృత్యువాతపడ్డారు. జనవరి 3న రాయ్‌పూర్ డివిజన్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక నక్సలైట్ హతమయ్యాడు. గతేడాది 2024లో రాష్ట్రంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం 219 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి.

# కోడి పందాలు జూదాలు జోలికి వెళ్లొద్దు

గ్రామాల్లో పోలీసుల హెచ్చరిక

**గంగవరం ,పెన్ పవర్ ,జనవరి 12 :**సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడిపందాలు జూధాలు గంగవరం ఎస్సై వెంకటేష్ సూచించారు .ఆదివారం పోలీస్ సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. సంక్రాంతి పండగను కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని కోరారు .గ్రామాల్లో కోడిపందాలు, గుండాట తదితర జూదాలు జరిగినట్లయితే సమాచారం అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాంబాబు తదితరులు ఉన్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

## నేటి నుండి మహంకాళి అమ్మ ఉత్సవాలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 12:**మహంకాళి అమ్మ ఉత్సవాలు సోమవారం జరుగునున్నాయని నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ అధ్యక్షులు ఎగిన నాగబాబు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. 45 సంవత్సరాలుగా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉత్సవాలు ఈనెల 22వ తేదీ వరకు 13 రోజులు పాటు జరుగుతాయని అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలస స్థాపనతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం పట్టణంలో ఊరేగింపు జరుగుతుందని చెప్పారు. ఉత్సవాలు సందర్భంగా తాడేపల్లిగూడెంలో వివిధ దేవాలయాల్లో పూజాది కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీలను సత్కరిస్తామని నాగబాబు చెప్పారు. అంతేకాకుండా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మను ఈ సందర్భంగా సత్కరిస్తామని తెలిపారు. ఉత్సవాలు ఆఖరు రోజైన 22వ తేదీన 25 వేల మందికి అన్న సమారాధన ఏర్పాటు చేస్తామని చెప్పారు. మహంకాళి అమ్మ ఉత్సవాల నిర్వహణకు సహకరిస్తున్న నవోదయ ఫ్రెండ్స్ యూనియన్ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కోడిపందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు- ఎస్సై జయబాబు



**టీ. నర్సాపురం, పెన్ పవర్, జనవరి 12:** కోడి పందాలు, పేకాటలు,గుండాటలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జయబాబు అన్నారు. ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సంవత్సరం సంక్రాంతికి 60 కి పైగా బైండోవర్ కేసులు పెట్టినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం కోడిపందాలు జూధాలు, గుండాటలు నిర్వహించే వారికి ,స్టేషన్ కు పిలిచి హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపారు. కోడిపందాల నిషేధ బోర్డులు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అదేవిధంగా కోడిపందాలు నిర్వహించే తోటలను పరిశీలించి యజమానులకు హెచ్చరిక చేసినట్లు తెలిపారు. కోడిపందాల బారులను ధ్వంసం చేస్తున్నట్లు తెలిపారు . సంక్రాంతి సమయంలో సాంప్రదాయమైన క్రీడలువాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ముగ్గుల పోటీలు వంటివి నిర్వహించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కుటుంబ సభ్యులతో సరదాగా పండగ చేసుకోవాలని అయన తెలిపారు.

## కోడిపందాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 12:** మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందాలు, జూదాలు ఆడితే చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వర రావు ఆదివారం హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో సంక్రాంతి సంబరాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. పండుగల పేరిట గ్రామాల్లో గాని, గ్రామ శివారు తోటల్లో గాని , ఏదైనా రహస్య ప్రాంతాల్లో గాని పేకాట ఆడిన, కోడిపందాలు నిర్వహించినా, సంబరాల పేరిట అసభ్యకర నృత్య ప్రదర్శన నిర్వహించిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పేకాట ఆడే వారి పైన, దానికి ప్రోత్సహించిన ఇంటి యజమాని పైన కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే జూదాల నిర్వాహకుల పైన, నిర్వహణకు చాలా యజమాని పైన కేసులో ఉంటాయని హెచ్చరించారు. పోలీస్ హెచ్చరికలను గుర్తించి జూదాలను మానుకోవాలని లేనిపక్షంలో పోలీసులు చట్టరీత్య తీసుకునే కఠిన చర్యలకు బాధ్యులు కాగలరన్నారు.

# భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 12 :**
భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు.స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) ని పురస్కరించుకుని రామకృష్ణ మిషన్, జిల్లా యువజన సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కాకినాడ రాజా ట్యాంకు వివేకానంద పార్కులోని వివేకానందుని విగ్రహానికి శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఇతర అధికారులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ.. ఆత్మవిశ్వాసం ఉంటే ఎంతటి కార్యం అయినా సాధించవచ్చునని పిరికితనం మన విజయానికి దూరం చేస్తుందన్నారు. మనలోని ఆత్మవిశ్వాసమే విజయ తీరాలవైపు నడిపిస్తుందని తన ప్రభోవృధాత్మకమైన ప్రసంగాలతో యావత్ ప్రపంచానికి స్వామి వివేకానంద ఆత్మబంధువుగా నిలిచారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలుగా నిలిచి యువతలో చైతన్యాన్ని నింపుతాయన్నారు. చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు తెలుసుకోవచ్చన్నారు. స్వామి వివేకానంద సిద్ధాంతాన్ని, బోధనలను నేటి యువతరం పుణికిపుచ్చుకుని నిర్దేశించుకున్న గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ యువతకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో నిర్మాణమై ఉన్నదని స్ఫూర్తివంతమైన సందేశాలు అందించిన స్వామి వివేకానంద జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా ప్రతిఏటా జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఆత్మవిశ్వాసంతో యువత ముందడుగు వేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ శాఖ సీఈవో కెవిస్వీ.కాశీ విశ్వేశ్వరావు, రామకృష్ణ సేవా సమితి ప్రెసిడెంట్ వి.ఎల్.గాంధీ, వైస్ ప్రెసిడెంట్ వి.రామకృష్ణ, సెక్రటరీ కె.శర్మ, కె.రామకృష్ణ, వివిధ యువజన సంఘాల ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రైవర్లకు అప్రమత్తంగా ఉండాలి

### గంగవరం ఎస్సై వెంకటేష్



**గంగవరం ,పెన్ పవర్, జనవరి 12:**రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని గంగవరం ఎస్సై బి. వెంకటేష్ సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులను ఎక్కించవద్దని సూచించారు అలాగే పరిమితికి వాహనాన్ని నడపవద్దని సూచించారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు సహకరించవద్దన్నారు గంజాయి వంటి నిషేధిత జాబితాలోని వస్తువుల రవాణాకు సహకరించవద్దన్నారు. వాహనాలకు సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించుకోవాలని, వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆటో యూనియన్ నాయకులు రాంబాబు ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, జనవరి 12 :**రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం శివారు లోని సిరిగిందలపాడు లో వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు ఈ వైద్య శిబిరంలో వైద్యనిపుణులు డాక్టర్ దాసరి ఉమమహేష్, డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొని సుమారు 150మందికి వైద్య సేవలు అందించినట్లు స్వామీజీ తెలిపారు .అవసరం అయిన వారికి 42మందికి రక్తపరీక్షలు, 06గురికి థైరాయిడ్ పరీక్షలు, 10మందికి ఫిజియథెరపీ లు ముగ్గురికీ ఇ.సి.జి లు, ఇద్దరికి ఎక్స్ రే లు చేసినట్లు స్వామీజి తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద నేత్రలయం ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించి 32మందికి కంటి పరీక్షలు చేసి 08మందికి కళ్లజోళ్లు అందిచినారు..రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు . రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, నక్కా చంటి బాబు వాలంటీర్స్ దాసరి పెద్ద అప్పారావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## నర్సిపూడికి శంకు కుటుంబీకుల సేవలు ఎనలేనివి.

ఏఎంసీ మాజీ చైర్మన్ స్వామి నాయుడు.






**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 12:**నర్సిపూడి గ్రామాభివృద్ధికి మాజీ సొసైటీ అధ్యక్షులు రాయుడు శంకు తన కుటుంబీకుల చేసిన సేవలు ఎనలేనివని ఏఎంసీ మాజీ చైర్మన్ దునే స్వామి నాయుడు కొనియాడారు. మండలంలోని నర్సిపూడి సొసైటీ వద్ద కీర్తిశేషులు రాయుడు శంకు, నాగమణి దంపతుల జ్ఞాపకార్థం సంక్రాంతి ముగ్గుల పోటీలు మహిళలతో వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకు కుమారులు స్థానిక మాజీ సొసైటీ అధ్యక్షులు రాయుడు వెంకటస్వామి(బాబ్జి), రాజమండ్రి మాజీ కార్పొరేటర్ రాయుడు సతీష్ మాట్లాడుతూ నాన్నగారి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం గ్రామ మహిళల కోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఈ గ్రామ అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తూ కృషి చేస్తామని గ్రామస్తులకు వారు హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరంలో ప్రస్తుతం ఆర్.వి.రెస్టారెంట్, హిమాలయ బార్ అండ్ రెస్టారెంట్, స్వాగత్ హొటల్ వంటివి స్థాపించి వ్యాపార దృక్పథంతో రాజమండ్రిలో స్థిరపడినట్లు తెలిపారు. అయినా ఈ గ్రామం నుంచి ఏ చిన్న పిలుపు వచ్చిన స్పందించి రావడానికి వెనుకాడమని వారు వివరించారు. అనంతరం 55 మంది మహిళలు సంక్రాంతి ముగ్గుల పోటీలలో ప్రథమ బహుమతి లేడీస్ సైకిల్, ద్వితీయ బహుమతి గ్యాస్ స్టవ్, తృతీయ బహుమతి మిక్సీ గెలుసుకోగా మరో 10 మంది ప్రతిభ కనబరిచిన విజేతలకు హార్ట్ క్యారియర్స్ అందజేశారు. అలాగే మిగిలిన ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు శంకు కుటుంబ సభ్యులు అందజేసి సంతృప్తిపరిచారు. ఇందులో భాగంగా ఇతర గ్రామం నుంచి విచ్చేసి ముగ్గు వేసిన మహిళకు రూ. 2 వేలు నగదుతో పాటు కన్సోలేషన్ బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుత్తుల శ్రీరాములు, కూటమి నాయకులు కొత్తపల్లి వెంకటరమణ, చామకూరి శ్రీను, ఉండమట్ల శేషగిరిరావు, మద్దిరెడ్డి కామరాజు, మద్దిరెడ్డి చిన్న, గానుగుల వెంకటరమణ, దంగెటి ప్రసాద్, గుల్ల చిన్ని, మద్దిరెడ్డి సతీష్, రాయుడు గోవిందరాజు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు లోగిళ్లలో మొదలైన సంక్రాంతి సంబరాలు...





**అనపర్తి,పెన్ పవర్,జనవరి 12.** ఎప్పుడెప్పుడు పండుగ ఏడాది పండుగ అంటూ చిన్నారులు చిన్నగంపని చేతబట్టి పిడకల కోసం పోటీలు పడి భోగిమంట వెలిగించాలని ఆత్రుతతో
సంవత్సరంలో సగం కాలం గడిచినప్పటినుంచి పెద్ద పండగ ఎప్పుడు ఎప్పుడు అంటూ ఎదురుచూసే సాంప్రదాయవాదుల సంక్రాంతి పండుగ రానే వచ్చింది. భోగభాగ్యాలు ఇచ్చే పర్వదినంగా భోగిపండగను భావిస్తారు. భగ అంటే మంటలు. ఈ పదం నుంచే భోగి అనే పేరొచ్చింది. అయితే ధనుర్మాసంలో రోగాలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పూర్వం ఈ మంటల్లో పిడకలు కాల్చేవారు. రావి, మామిడి, మేడి వంటి ఔషధ చెట్ల బెరళ్లను ఆవు నెయ్యి వేసి కాల్చేవారు. ఈ మంటలు నుంచి విడుదలయ్యే గాలిని పీల్చితే శరీరంలో 72 వేల నాడులు ఉత్తేజం అవుతాయని విశ్వసించేవారు. అందుకే భోగి మంట దగ్గర
కాసేపైనా ఉండాలనే సంప్రదాయం వచ్చింది. అన్ని చెడు కర్మలు తొలగిపోవాలని కూడా భోగి మంట వేస్తారు. ఈరోజు సాయంత్రం పూట చిన్నపిల్లలకు భోగిపళ్లు పోసే ఆచారం అనాదిగా వస్తోంది. భోగి పళ్లు అంటే రేగు పళ్లు. వీటిని తలపై పోయడం వల్ల సూర్యుడి ఆశీర్వాదం ఉంటుందని నమ్ముతారు. అలాగే అక్కడుండే నరాలు
యాక్టివ్ అవ్వడానికి ఇవి సహాయపడతాయని సైన్స్ చెబుతోంది. చలికాలంలో పిల్లలు జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్లు సోకి అనారోగ్యం బారిన పడుతుంటారు. వీటిని తింటే ఇందులోని సీ విటమిన్ పిల్లల శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండ్లను గులాబీ, చామంతి, బంతి పూల రెక్కలు, చిల్లర నాణేలు, చెరకు గడ ముక్కలతో కలిపి పోస్తూ దీవిస్తారు. దీని వల్ల బాలారిష్ట, దిష్టి దోషాలు తొలగి పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని భారతీయుల నమ్మకం. దానికి తోడు అందమైన ముగ్గులు, గొబ్బెమ్మల్లు, హరిదాసు కీర్తనలు, భోగి మంటలు, పిండి వంటలు, జంగమదేవరలు, గంగిరెద్దులు, గాలిపటాలు.. ఇవన్నీ
కలిసిన తెలుగింటి పెద్ద పండుగ 'సంక్రాంతి'. మూడు రోజుల పాటు ఉండే ఈ పండగ కోసం చాలామంది పట్టణాల నుంచి తమ సొంతూళ్లకు చేరుకుంటారు. దీంతో ప్రతి ఇల్లు ప్రత్యేక అలంకరణతో, సంక్రాంతి శోభతో కళకళలాడుతుంది. అయితే తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా సంక్రాంతిని చాలా ఘనంగా నిర్వహిస్తారు. తమిళనాడులో 'పొంగల్ పండుగ' పేరుతో 4 రోజుల పాటు వేడుకలు నిర్వహిస్తారు. తొలిరోజు భోగి పొంగల్, రెండో రోజు సూర పొంగల్, మూడో రోజు మట్టు పొంగల్, నాలుగో రోజు కన్యా పొంగల్ పేరిట సంబురాలు చేసుకుంటారు. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో
కూడా మకర సంక్రాంతిని నిర్వహిస్తారు. ఉత్తరాయణ (పతంగుల పండుగ)గా పెద్ద ఎత్తున గాలిపటాలను ఎగురవేస్తారు. పంజాబ్, హరియాణాల్లో 'లోహ్రీ', 'మాఘి' పేర్లతో సంక్రాంతి చేసుకుంటారు. సౌర పంచాంగం ప్రకారం సంక్రాంతి అంటే నెల ప్రారంభం అని అర్థం. సూర్యుడు ప్రతి నెలా ఒక రాశి నుంచి మరో రాశిలోకి మారుతూ ఉంటాడు. అలా సూర్యుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించడాన్ని మకర సంక్రమణం లేదా 'మకర సంక్రాంతి' అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం జనవరి 13, 14 తేదీల్లో జరుగుతూ ఉంటుంది. ఈరోజు నుంచే ఉత్తరాయణం ప్రారంభం అవుతుంది. ఉత్తరాయణం అంటే సూర్యుడు ఉత్తరంవైపు ప్రయాణిస్తాడన్నమాట. ఇది జూన్ 20 (సూర్యుడు కర్కాటక రాశిలోకి ప్రవేశించే) వరకు కొనసాగుతుంది. ఆ తర్వాత (జూన్ 21న) దక్షిణాయణం ప్రారంభం అవుతుంది. ఆ సమయంలో సూర్యుడు దక్షిణంవైపు ప్రయాణం చేస్తాడు. ఈ మధ్యకాలంలోనే వర్షాకాలం, చలికాలాలు వస్తాయి. ఉత్తరాయణం కాలంలో సూర్యకిరణాల తీవ్రత పెరుగుతుంది. పగటి ఉష్ణోగ్రతలు కూడా పెరుగుతాయి. ఈ మార్పులు ఆకస్మికంగా కాకుండా.. మెల్లమెల్లగా మొదలవుతాయి. అయితే సైన్స్ ప్రకారం భూమికి సంబంధించి సూర్యుడు ఎటూ కదలడు. జ్యోతిష్య పండితుల భావన ప్రకారం సూర్యుడు రాశులు మారుతున్నాడని చెబుతారు.
మన సంవత్సర కాలం దేవతలకు ఒక్కరోజుతో సమానం. ఇందాక మనం చెప్పుకున్న ఉత్తరాయణం, దక్షిణాయణం అనేవి దేవతలకు పగలు, రాత్రి అన్నమాట. ఉత్తరాయణాన్ని పుణ్యకాలం అని కూడా అంటారు. అలాగే ఈకాలంలో స్వర్గ ద్వారాలు తెరచి ఉంటాయని నమ్ముతారు. అందుకే మహాభారత కురుక్షేత్రంలో భీష్ముడు ఉత్తరాయణం వచ్చాకే ప్రాణాలు వదిలాడు. అయితే మనం అనేక ముహుర్తాలు చంద్రమానం ప్రకారం గణిస్తాం. సంక్రాంతి సూర్యుడి గమనానికి సంబంధించింది కాబట్టి ఈ పండుగను
సౌరమానం ప్రకారం జరుపుకుంటాం. అందుకే పండుగ తేదీలో ఎలాంటి మార్పు ఉండదు. విదేశాల్లోనూ సంక్రాంతి జరుపుకుంటారు. నేపాల్లో 'మాఘె
సంక్రాంతి' పేరుతో తల్లి ఆశీర్వాదం తీసుకుంటారు. ఇలా చేస్తే మంచి జరుగుతుందని భావిస్తారు. ఆరోజు పిల్లలతో పాటు భర్తని కూడా భార్యే ఆశీర్వదిస్తుంది. శ్రీలంకలో కూడా సంక్రాంతిని 'సూర్యప్రకరణ్' పేరుతో జరుపుతారు. ఆరోజు ప్రకృతి, భూమాత, సూర్యభగవానుడిని పూజిస్తారు. కంబోడియాలో 'మొహసాంగ్ క్రాన్' అని పిలుస్తారు. అనపర్తి నియోజకవర్గంలోని అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాలలో పండుగ వాతావరణం ఇప్పటికే ప్రారంభమైంది. అయితే ఈ నాలుగు రోజుల్లో గ్రామాలలో ప్రత్యేకమైన వాతావరణ సంతరించుకోవడంతో పాటు యువకులు పెద్దలు కూడా పిల్లలతో సహా నూతన వస్త్రాలను ధరించి భోగిమంటల్లోని పిల్లలతో వేయించి ఆనందాన్ని పంచుకుంటారు. కొన్ని గ్రామాలలో కోడిపందాలు గుండాటలు ఏర్పాటు చేయడం ఔత్సాహికులు వాటి బాట పట్టడం పంది గాళ్లు పందేలు కాస్తు సంతోషాల్ని వెలిబుచ్చుతుంటారు. అంతేకాకుండా పండుగ నాలుగు రోజులు అనపర్తిలో వీరులమ్మ జాతర మహోత్సవాలు, కనుమ పండుగ రోజున కుతుకులూరులో ఆంజనేయ స్వామి సంబరం, ముక్కనుమ రోజున రామవరం లో వచ్చే గొల్లాలమ్మ అమ్మవారి జాతర కార్యక్రమాలు జరుగుతాయి. ఈ జాతర సంబరాలకు మండలంలోని గ్రామాలకు సంబంధించి ఇతర ప్రాంతాలలో స్థిరపడిన వారందరూ ఆయా గ్రామాలలో జరిగే సంబరాలకు హాజరవ్వడం ఆనవాయితీగా వస్తుంది.

## మన ఏలూరు - మన శుభ్రత



**ఏలూరు జనవరి 12( పెన్ పవర్):** నగరంలో ఆదివారం ఉదయం "మన ఏలూరు – మన శుభ్రత" కార్యక్రమం... పాల్గొన్న ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధ కృష్ణయ్య (చంటి),జిల్లా కలెక్టర్ కె.వెట్రీ సెల్వి, జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎస్ యం ఆర్ పెద్దబాబు,ఏలూరు డిఎస్పీ శ్రావణ కుమార్, తహసిల్దార్ శేషగిరి,సహా పలువురు ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్,ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## లక్ష మాదిగ డప్పులు మోత పెట్టాలి



**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 12 :**వచ్చే నెల ఫిబ్రవరి 7న జరిగే లక్ష మాదిగ డప్పుల లక్ష మంది సభ సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం రాయి రవి మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్ ఆర్ పీ ఎస్ రాష్ట్ర నాయకులు పోలవరం నియోజకవర్గ పరిశీలకులు విస్సంపల్లి సిద్దు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,ప్రతీ గ్రామంలో గ్రామ కమిటీ,మండల కమిటీ త్వరగా వేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మందా కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో లక్ష మంది లక్ష డప్పులతో భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని,ఈ సభకు మాదిగలు,మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ ఉద్యమం సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగస్టు ఒకటో తారీఖున మాదిగల కళ నెరవేరిందని అన్నారు.తక్షణమే విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో మాదిగ,మాదిగ ఉపలాలకు వర్గీకరణ జరిగితేనే న్యాయం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిలక భాను ప్రసాద్ మాదిగ,శ్రీను రాంబాబు,వీరబాబు,సురేష్ చిల్లిముంత.వెంకటేశ్వర్లు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ ఎన్ ఆర్ లో సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకలు...





**అనపర్తి పెన్ పవర్ జనవరి 12:**రంగురంగుల అందమైన రంగవల్లులు.. హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ హరిదాసుల సందళ్ళు.. భోగి మంటల వెలుగుల్లో విద్యార్థుల ఆటపాటలు.. ఇలా ఒకటేమిటి.. సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్టుగా అనపర్తి ఎమ్ ఎన్ ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పండుగ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అనాదిగా తెలుగు ప్రజలు అత్యంత వేడుకగా జరుపుకునే సంక్రాంతి పండుగ విశిష్టత ను భావి తరాలకు సజీవంగా అందించాలనే సదుద్దేశ్యంతో ఏటా విద్యాసంస్థల ప్రాంగణంలో వేడుకలు జరుపుతున్నట్టు ఎం.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి అన్నారు. సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే సంక్రాంతి పండుగ పురస్కరించుకొని అనపర్తి ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు పండుగ విశిష్టతను విభిన్నంగా ప్రదర్శించారు. ముందుగా జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇంటర్ విద్యార్థులచే ముగ్గుల పోటీ నిర్వహించారు. అనంతరం గొబ్బెమ్మలపూజ, భోగభాగ్యాలను అందించే భోగిమంటల ఏర్పాటు చేసి దాని విశిష్టతను అందరికీ తెలియజేశారు. సాంప్రదాయ నృత్యాలు, దాండియా ఆటలు, యుక్త వయస్సు ఆడపిల్లల హంస నడకలు, యువకుల రాజసం ఉట్టిపడేలా విభిన్న అంశాలతో కూడిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా నానాటికి కనుమరుగవుతున్న తెలుగు సాంప్రదాయాలను భావితరాలకు సజీవంగా అందించేందుకుగాను తెలుగువారి సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు నిర్వహించారు. అనంతరం తెలుగు తల్లికి వందనం, పతంగుల పోటీ, హరిదాసుల సందడి అందరిని విశేషంగా అలరించాయి. ఇక జిల్లా వాసుల సంక్రాంతి సంబరంగా ప్రతిబింబించే కోడిపందాలను విద్యార్థులచే సరదాగా నిర్వహించారు. తెలుగువారి పౌరుషానికి పట్టుదలకు ప్రత్యేకంగా భావించే ఈ పందాలు ఆద్యంతం అందరిని అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎం.ఎన్.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తాడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు లోగిళ్ళలో పండుగ సందడి తీసుకొచ్చే సంక్రాంతి పండుగను అందరు ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. ప్రాచీన సంస్కృతి సంప్రదాయ వారసులుగా నేటితరం యువత వ్యవహరిస్తూ పండుగల ప్రాముఖ్యతను గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ ఎం.మాధవి లత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్స్ రామభద్రారెడ్డి, నవీన్, ఐఐటి అండ్ నీట్ ఇంచార్జ్ శివయ్య, సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ రషీద్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



## కోడి కత్తులు స్వాధీనం చేసుకున్న పోలీసులు



**గోకవరం, పెన్ పవర్, జనవరి 12 :** కోడి కత్తులు తయారు చేస్తున్నారన్న సమాచారంతో స్థానిక ఎస్సై పవన్ కుమార్ తమ సిబ్బందితో దాడిచేసి 240 కత్తులు,ఒక హార్స్ పవర్ కలిగిన రెండు మోటార్లను స్వాధీనం చేసుకున్నారని స్థానిక పోలీసు స్టేషన్ నందు శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కోరుకొండ సిఐ సత్యకిషోర్ వెల్లడించారు. కోడి కత్తులు తయారుచేస్తున్న గంగవరం మండలం ఓజుబంద గ్రామానికి చెందిన ఆగర్తి బాలయ్య,తొత్తిపూడి నాగు లను అరెస్టు చేశామని,వీరు కోడిపందేలలో కత్తులు కట్టేవారికి సరఫరా చేస్తుంటారని , వీరిని రిమాండుకు తరలించామని సిఐ చెప్పారు.

## సంక్రాంతి ఉత్సవాలు వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు

మెట్రో కెమ్ అధినేత నందెపు వెంకటేశ్వరరావు



**అమలాపురం రూరల్, పెన్ పవర్,జనవరి,12:**సంక్రాంతి ఉత్సవాలను అమలాపురంలో ఉన్న తన స్వగృహం వద్ద వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని మెట్రో కెమ్ సంస్థల అధినేత నందెపు వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంభించే విధంగా అమలాపురంలో తన స్వగృహం వద్ద గత ఎనిమిది సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, అలాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సంక్రాంతి ఉత్సవాలలో భోగి పండుగ రోజు నుంచి మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దైవ సంకీర్తనలు, పలువురు స్వామీజీలు వచ్చి భక్తులకు తమ భక్తి సందేశం ఇస్తారని అన్నారు. ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల ఆటలు లాంటి పలు సంప్రదాయ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సంబరాలకు పలువురు రాజకీయ నాయకులు, పలువురు ఉన్నతాధికారులు, అధికారులు, ఆధ్యాత్మికవేత్తలు విచ్చేయనున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంధం పల్లం రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక యువ భారత నిర్మాత - స్వామి వివేకానంద



**టీ నర్సాపురం, పెన్ పవర్, జనవరి 12:** కృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు భూక్యా వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రపంచ సర్వ మత మహా సభల్లో భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని చాటి చెప్పిన మహా మేధావి స్వామి వివేకానంద అని కొనియాడారు . ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన వంద మంది యువకులు ఉంటే భారతదేశాన్ని పరయైపాలన బానిసత్వం నుండి విముక్తి చేసి స్వాతంత్ర్యం తెస్తానని చెప్పిన ధీరుడు వివేకానంద అని అందుకనే అతని జయంతిని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు . జిల్లా నాయకులు భూక్యా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ నేటి యువతరం స్వామి వివేకానంద చూపిన బాటలో పయనిస్తే ఉన్నతమైన శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. టి. నరసాపురం మండలంలో అవసరమున్న పాఠశాలల్లో స్వామి వివేకానంద విగ్రహాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తేజావత్ నవీన్, భూక్యా బిగనాథం, భూక్యా పాంచ, భూక్యా కృష్ణ, ధరావత్ కిషోర్ తేజవత్ చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ ఏవి. సుబ్బరాజు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి 12:**సీతానగరం మండలంలో సీతానగరం పోలీస్ స్టేషన్ అడిషనల్ ఎస్పీ ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఆదివారం నాడు తనిఖీ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ నిర్మాణ పరిసర ప్రాంతాల సిబ్బంది పనితీరు విధులు ముఖ్యమైన కేసుల దర్యాప్తు స్టేషన్లో నిర్వహిస్తున్న క్రైమ్ డైరీ విలేజ్ రోస్టర్ వివిధ క్రైమ్ రికార్డులను క్షున్నంగా పరిశీలించారు, అనంతరం అడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలకు పోలీస్ స్టేషన్ సిబ్బందికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త చట్టాలను ప్రతి పోలీస్ స్టేషన్ లోను అమలు పరచాలని రోడ్డు ప్రమాదాల నియంత్రణపై సమీక్షించారు రోడ్డు భద్రత నియమాల చర్యలు సమీక్షించారు,సివిల్ భూ తగాదాలు పాత గొడవల్లోని అదే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో గల స్కూల్స్ వద్దహోటల్ లాంటి ప్రదేశాలలో నిఘాఏర్పాటు చేయాలని అన్నారు, నాటుసారాఅమ్ముతున్నరాని అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. అదేవిధంగా రౌడీ షీటర్ల కదలికలను కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని నేరాలు అడ్డుకట్టకు నైట్ బీట్ వ్యవస్థను బలోపేతం చేయాలని భూ వివాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, ఎటువంటి అనుమతులు లేకుండా కోడిపందాలు జూదాలు గుండాట పేకాట వంటి కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పని తెలిపారు,అనంతరం స్టేషన్ సిబ్బందితో వారి ఉద్యోగ బాధ్యతలను వివరించి ప్రజల తో ఎలా మెలగాలనే దానిపై సూచించారు పోలీస్ స్టేషన్ సిబ్బందికి సంబంధిత సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై డి. రామ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు,

## కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు మా ప్రాంతంలో ఏర్పాటు చేయాలి : ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.






**రావులపాలెం పెన్ పవర్ జనవరి 12:**రావులపాలెం సి ఆర్ సి లో అది వారం జరిగిన బోర్డ్ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బండారు.

కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు సంబంధించిన కార్యాలయాన్ని అనువుగా ఉన్న తమ ప్రాతంలో ఏర్పాటు చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆ బోర్డు చైర్మన్ అధికారులను కోరారు.రావులపాలెం కాస్మోపాలిటన్ రిక్రియేషన్ క్లబ్ (సీఆర్సీ) లో కోకోనట్ డెవలప్మెంట్ బోర్డు 45 వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొబ్బరి రైతులకు గిట్టుబాటు ధర,మరింత ప్రోత్సకంగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చర్యలు తీసుకోవాలని అన్నారు.కొబ్బరి పంటలకు కోనసీమ ప్రాతం ప్రసిద్ధి చెందిందని తద్వారా ఈ ప్రాంతాలలో కొబ్బరి ఉత్పత్తుల పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చెందేందుకు బోర్డు కృషి చేయాలని ఆయన సూచించారు.అలాగే కొబ్బరి రైతులకు ఎదుర్కొంటున్న సమస్యలను,ఇబ్బందులను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోకోనట్ డెవలప్మెంట్ బోర్డును ఎమ్మెల్యే సత్యానందరావు కోరారు. ఈ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యే,ఎంఎల్సీ,అధికారులు,కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏటిఎం చోరీకి యత్నించిన దొంగలు అరెస్టు



**గోకవరం, పెన్ పవర్, జనవరి 12** : ఏటిఎం చోరీకి యత్నించిన ముగ్గురు దొంగలను స్థానిక ఎస్సై అప్రమత్తతో వ్యవహరించి పట్టుకున్నారు.కేసు వివరాలను ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇంఛార్జి డీఎస్పీ దేవకుమార్ వెల్లడించారు. ముద్దాయిలు గత పదవతేదీన బంగారు షాపులలో చోరీలకు కారులో వెళుతూ స్థానిక ఎస్ బిఐ ఎటిఎం నందు చోరీకి విఫలయత్నం చేసి కారులో రంపచోడవరం వైపు వెళ్ళిపోయారు.ఏటిఎం చోరీకి యత్నించారని బ్యాంకు మేనేజర్ ఎస్సై పవన్ కుమార్ కు ఫిర్యాదు చేశారు.ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చిన ఎస్సై వాహనాలు తనిఖీ ముమ్మరం చేశారు.శనివారం రాత్రి ముద్దాయిలు ప్రయాణిస్తున్న కారును మండలంలోని గుమ్మళ్ళదొడ్డి గ్రామం వద్ద అడ్డుకుని ముద్దాయిలు రాకేష్, బెనర్జీ, గణేష్ లను అరెస్టు చేసి కారును స్వాధీనం చేసుకున్నారు.ప్రధాన ముద్దాయి శాంసన్ పరారయ్యాడు.ముద్దాయిలు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన వారు.ప్రధాన ముద్దాయి శాంసన్ పై పాత కేసులున్నాయని, త్వరలోనే అతనిని పట్టుకుంటామని డిఎస్పీ దేవకుమార్ అన్నారు.ఈ కేసులో ఫిర్యాదు అందగానే అప్రమత్తంగా వ్యవహరించి ముద్దాయిలను చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై పవన్ కుమార్ ను, ముద్దాయిలను పట్టుకునేందుకు తగు సూచనలు అందించిన సిఐ సత్యకిషోర్ లను డీఎస్పీ అభినందించారు.

## పశుసంపదను కాపాడేందుకే మినీ గోకులాలు

**కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ**



**కాకినాడ. పెన్ పవర్ జనవరి 12** :కాకినాడ రూరల్ పండూరు గ్రామపంచాయతీ గుత్తుల వారి పాలెం రోడ్డులో రైతు గుమ్మెళ్ళ సత్యానందం పొలంలో ఆదివారం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మినీ గోకులంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపు ఉన్న నాయకుడని రాష్ట్రంలో పశుసంపదను కాపాడుకునేందుకు ఆయన చేస్తున్న కృషిలో భాగమే ఈ మినీ గోకులాల ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. 90 % సబ్సిడీతో వీటిని ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ఆయన కల్పించారని పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ దీనికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు. నిష్పక్షపాతంగా ప్రజలకు సేవ చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని అందుకు ప్రజాప్రతినిధులుగా అందరూ కంకణబద్ధులై ఉన్నామని ఆయన అన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇటీవలే పిఠాపురంలో రాష్ట్ర వ్యాప్తంగా 12,500 గోకులాలకు శంకుస్థాపన చేయగా పండూరులో నాలుగు గోకులాలు మంజూరు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రాజెక్టు డైరెక్టర్ అడపా వెంకటలక్ష్మి, ఎమ్.పి.డి.ఓ సతీష్, ఎమ్.జి.ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ ఏపీఓ గణేష్, తిమ్మాపురం ఎస్సైలు రవీంద్ర బాబు,మూర్తి, పండూరు ఉప సర్పంచ్ వలవల వెంకటేశ్వరరావుదజనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గరగ శ్రీను, పండూరు ఎంపీటీసీ1 నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు, టిడిపి నాయకులు బావిశెట్టి వెంకట శ్రీను,నీటిపారుదల సంఘం ప్రెసిడెంట్ నాగిశెట్టి అమ్మిరాజు, బావిశెట్టి ప్రసాద్, టిడిపి నాయకులు రామదేవ్ సీతయ్య దొర, జనసేన రూరల్ జనరల్ సెక్రటరీ పోసిన రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిన చంద్ర శేఖర్ సేవలు చిరస్మరణీయం



**మాజీ శాసన సభ్యులు మొడియం శ్రీనివాస్**

**టీ. నర్సాపురం, పెన్ పవర్, జనవరి12:** పెద్దిన చంద్ర శేఖర్ తెలుగుదేశం పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని పోలవరం మాజీ శాసన సభ్యులు మొడియం శ్రీనివాస్ అన్నారు. గుండె పోటుతో ఇటీవల మృతిచెందిన టి నర్సాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దిన చంద్రశేఖర్ దశ దిన కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం టీ నర్సాపురంలో వారి స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలోహాజరైన పోలవరం మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాస్ తన అనుచరులతో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.పెద్దిన చంద్రశేఖర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులుగా ఆయన తుది శ్వాస వరకు పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేశారని తను శాసనసభ్యులుగా పనిచేసిన సమయంలో రైతు సోదరుల సంక్షేమానికి మండల అభివృద్ధికి ఎన్నో సలహాలు సూచనలు చేసేవారిని వ్యక్తిగతంగా కూడా తనని ఎంతగానో అభిమానించే వారని పెద్దిన చంద్రశేఖర్ తో తనకున్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. అనంతరం శేఖర్ మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు . ఇంకా ఈ కార్యక్రమానికి జనసేన, వైసిపి, కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల నాయకులు మరియు టీ నర్సాపురం మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, రైతులు ప్రజలు తెలంగాణ ప్రాంతానికి చెందిన ఎంతోమంది బంధుమిత్రులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు శేఖర్ దశ దిన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని చంద్రశేఖర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

శేఖర్ దశదిన కార్యక్రమం సందర్భంగా కుటుంబ సభ్యులు ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా భారీ ఎత్తున విస్తృత ఏర్పాట్లు కొబ్బరి తోటలో సహపంక్తి భోజనాల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ సోదరులు టిడిపి నాయకులు పెద్దిన సత్యనారాయణ, పెద్దిన ప్రసాద్, రామకృష్ణ,మురళి, టిడిపి నాయకులు కా%శీ%సాని వెంకట్రావు, పాపాచార్యులు, వీరేశలింగం, ఘంటా సతీష్ ,దాసరి చంద్రశేఖర్, ఆచంట బాబి,వాసిరెడ్డి రామకృష్ణ, బత్తుల సాంబశివరావు,జనసేన నాయకులు అడపా నాగరాజు, సిహెచ్ నవీన్, పాలేటి సత్తిబాబు, వైసిపి నాయకులు దేవరపల్లి సీతారామయ్య, టీ నర్సాపురం ప్రముఖులు దేవరపల్లి ఆజాద్, తెలంగాణ ఉత్తమ రైతు దేవరపల్లి హరికృష్ణ, అజయ్, వరుణ్ చౌదరి, దేవరపల్లి తులసి, జానకి , విమల, బాల సత్యనారాయణ, చౌదరి,సామాజిక కార్యకర్త యస్ డి నా సర్ పాషా, కమ్మ వెంకటరత్నారావు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు వారాల వెంకన్నను దర్శించుకున్న ప్రముఖులు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 12:** కోనసీమ తిరుమల వాడపల్లి క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేల మంగ పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభు క్షేత్రానికి ఆదివారం రాజకీయ ప్రముఖులు చందన స్వరూపుడు వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నాయ్య మూర్తి మల్లేశ్వరరావు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు చందన వెంకన్నను దర్శించుకున్నారు.రాజమండ్రి రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతి ఆ కలియుగ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్య చక్రధరరావు, ప్రముఖులకు వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని



అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుటూరు నరసింహారావు, అర్చకులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్ లను బాధితుల కుటుంబాలకు అందజేసిన కొండబాబు




**కాకినాడ. పెన్ పవర్ జనవరి 12** :వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన 4 లక్షల రూపాయలు చెక్ లను బాధిత కుటుంబాలకు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అందజేశారు.ఈ సందర్భంగా కాకినాడ నగర శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే మంచి ప్రభుత్వం అని పేర్కొన్నారు.గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఆర్థిక అవకతవకలను సరిచేస్తూ ప్రజలకు మేలు చేసే దిశగా సంక్షేమ పథకాలను అందిస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నిలిపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గెద్దం పూర్ణ చంద్రశేఖర్, చోడిపిల్లి సతీష్, మూగు రాజు,అద్దేపల్లి గంగరాజు, దంగేటి సతీష్, చింతపల్లి తాతారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో యువజనోత్సవ వేడుకలు

**యువతకు ఆదర్శం స్వామి వివేకానంద - డాక్టర్ అడ్డాల**

**కాకినాడ .పెన్ పవర్ జనవరి 12** :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, కాకినాడ ఐడిఎ శాఖ, నేషనల్ మెడికోస్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ ,పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఉక్కు కండరాలు,ఇనుప నరాలు, వజ్రసంకల్పం ఉన్న యువకులే దేశానికి నిజమైన ఆస్థి అని ప్రభోదించిన గొప్ప యోగి స్వామి వివేకానందుడు.ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీకళాశాల(స్వయం ప్రతిపత్తి)లో స్వామి వివేకానంద వేడుకలు జరిగాయి.

అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఏకాగ్రతకు గొప్ప ఆలోచనా సరళికి వివేకానందుడి జీవితం ఒక మంచి సూచిక అని అన్నారు.ఇతని జన్మదినమైన జనవరి 12 ను జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు.


ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ స్వామి వివేకానందుని జన్మదిన వేడుకలు జరుపుకోవడం ప్రతి భారతీయుని బాధ్యత అని, ఆయన సిద్ధాంతాల పట్ల నమ్మకం కలిగి ప్రవర్తించాలని, విద్యార్థులంతా వివేకానందుని సాహిత్యం తప్పక చదవాలని కనీసం ప్రతిరోజు

ఒక సూక్తి చదివి ఆకలింపు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ హర్ష మాట్లాడుతూ యువత స్వామి వివేకానందుని యొక్క సూక్తులు, నా భారతం అమర భారతం వంటి పుస్తకాలు చదవాలని, గొప్ప వ్యక్తిత్వం అలవరుచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు " యువతకు స్వామి వివేకానంద సిద్ధాంతాల పునరుద్ధరణ" అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇన్చార్జి మూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తేజేశ్వరరావు,ఐ గౌరీ ప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.




## జగన్మోహిని కేశవ స్వామి గోపాల స్వామికి విరాళం



S.No. 79

Sri Jaganmohini Kesava & Gopala Swamy Devasthanam

Endowments Department, Govt of A.P.
Ryali Village, Atreyapuram Mandal,
Dr. B.R. Ambedkar Konaseema District - 533236
Ph No. 08855-250477, 9911334733
e-mail : srijaganmohinikesavast@gmail.com

ANNADANAM BOND

Receipt No. ..........

Date : 8/1/2025

Donor Name : Sri Viaan Krishna, Sriaan Vishnu, Sri Ram, Venkata Ramaiah, Sandeep Lakshmi Durga.

Mobile No : ..........

Address : 401 Essen Elegance, Hyderabad - 500019
Ph + (210) 409 - 9232.

Annadanam on behalf of Sri Viaan Krishna, Sri Saan Vishnu, Sri Ram Venkata Ramaiah, Sandeep, Lakshmi Durga.

Gotram Koundinya

Amount Rs. 10,166/- (in words ..........

With Best Wishes

Donor Signature

Executive Officer




**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 12:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వేంచేసియున్న అతి పురాతనమైన దేవాలయం శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం ఈ ఆలయానికి ఒక విశిష్ట ఉంది.ముందు పురుషుని రూపం వెనుక స్త్రీ రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఆదివారం హైదరాబాద్ కు చెందిన వియాన్ కృష్ణ శ్రీ శ్రీయాన్ విష్ణు కుటుంబ సభ్యులు జగన్మోహిని కేశవ, గోపాల స్వామి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకమునకు 10,166 ఆన్ లైన్ ద్వారా సమర్పించియున్నారు. దాతలకు అన్నదానం బాండ్, శ్రీస్వామి వారి చిత్ర పటం పోస్ట్ ద్వారా పంపడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.సికింద్రాబాద్ చెందిన ములకల సూర్యప్రకాశరావు,భ్రమర పద్మావతి దంపతులు స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామి అన్నదాన పథకమునకు 5,005 రూ విరాళంగా అందజేశారు. ఆలయ వేద పండితులు అవధాని వేద ఆశీర్వచనం అందించగా, ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఆలయ అధికారి ఎ. శ్రీనివాస్ స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రములు భక్తులకు అందజేశారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 12:**మండలంలోని జొన్నాడ గ్రామంలో దొరబాబు యువ శక్తి సంఘం అధ్యక్షులు నల్లిమిల్లి రామారెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ మాజీ సర్పంచ్ ద్వారంపూడి అప్పారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాడి నాగమోహన్ రెడ్డి, గొలుగూరి సూరెడ్డి, కర్రి గంగిరెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి (మందులషాప్ శ్రీను), తాడి చిన్న రాము, మేడపాటి వెంకటకృష్ణ రెడ్డి, నాంద్ర దొరారెడ్డి పలువురు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో రాణించాలి .



### రాజు గారి కోడి పలావ్ షార్ట్ ఫిలిమ్ ఆవిష్కరణ.

**మండపేట. పెన్ పవర్.జనవరి 12:** మండపేట ఏడిద గ్రామంలో యువత నిర్మించి నటించిన రాజు గారి కోడి పలావ్ షార్ట్ ఫిలిం ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పారిశ్రామిక వేత్త నామాల పురుషోత్తమరావు ఈ షాట్ ఫిల్మ్ ను ఆవిష్కరించారు.స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆవిష్కరణ కార్యక్రమం తనను చేయించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేశానికి సేవ చేసే సామాజికంగా మార్పు కోరే షార్ట్ ఫిలిమ్స్ అందించడంలో ఏడిద యువత ఆదర్శంగా ఉందన్నారు.యువత అన్ని రంగాలలో రాణించాలని పేర్కొన్నారు. గతంలో చేసిన షార్ట్ ఫిలిమ్స్ అన్ని ఏడిదకు మంచి పేరు తెచ్చాయనీ పేర్కొన్నారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గెడా శ్రీనివాస్ మాస్టర్ షార్ట్ ఫిలింలో నటించడం వారికి ప్రోత్సాహంగా ఉండడం అభినందనీయమన్నారు. డైరెక్టర్ నవీన్ హీరో కార్తీక్, కెమెరామెన్ రామ్ కొండపల్లి , తేలు శ్రీనివాస్ ,పువ్వల వెంకటేష్, రామకృష్ణ కోమటి ,చల్లాతిరుమల లను గ్రామ పెద్దలు అభినందించారు. ఈ షార్ట్ ఫిలిం తొందర్లోనే మిలియన్ యుస్ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## అక్రమ మద్యం రవాణాపై కఠిన చర్యలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జనవరి 12:** మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం ఎక్సైజ్ సీఐ స్వరాజ్యలక్ష్మి హెచ్చరించారు. బెల్ట్ షాపులు నిర్వహించినా, సుంకం చెల్లించని మద్యం అమ్మినా కేసులు బుక్ చేస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వాహనాలను తనిఖీ చేస్తున్నామని చెప్పారు. నాటు సారా, గంజాయి తదితర మత్తు పదార్థాల సరఫరాల నియంత్రణలో భాగంగా అనుమానిత ప్రదేశాల్లో సోదాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. నూతన మద్యం విధానం ప్రారంభం నుండి ఇప్పటివరకు 56 బెల్ట్ షాపు షాపులపై దాడులు చేసి 52 మంది నిందితులను అరెస్టు చేసామని వివరించారు. వారి వద్ద నుండి 110.8 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు స్వరాజ్యలక్ష్మి తెలిపారు. మద్యం అక్రమ రవాణా చేసినా, బెల్ట్ షాపుల నిర్వహించినా 944090433, 9440112437, 9030737532 నంబర్లకు తెలియజేయాలని సిఐ కోరారు.

## వివేకానంద యువతకు ఆదర్శం. ఎమ్మెల్యే వేగుళ్ళ.



**మండపేట. పెన్ పవర్.జనవరి 12:**స్వామి వివేకానంద దేశ కీర్తి ప్రతిష్టలు పెంచిన మహోన్నత వ్యక్తి అని ఆయన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మనిషి కర్మ, భక్తి, యోగ, జ్ఞాన మార్గాలలో పయనించడమే మానవ ధర్మమని బోధించిన మహాజ్ఞాని అని పేర్కొన్నారు. మండపేట మండలం కేశవరం గ్రామంలో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత శక్తినంత కూడగట్టుకుని లక్ష్యం వైపు అడుగులు వేస్తే విజయం వాటంతట అదేవస్తుందన్నారు. ప్రయత్నించకనే ఫలితాలు అందుకోవాలంటే ఆ పదమే మాయమవుతుందన్నారు. తమకి తాము అల్పులని భావిస్తే అదే అజ్ఞానమన్నారు. గెలుపు పొందే వరకు అలుపు అనేది లేకుండా ప్రయత్నిస్తే ఆ క్షణమే విజయం ఎదురొచ్చి స్వాగతం పలుకుతుందనే విషయాన్ని నేటి యువత గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి తాతారావు, ఉండమట్ల సురేష్, ఉండమట్ల రామారావు, కంటిపూడి రాంబాబు, గగ్గర గంధారరావు, యార్లగడ్డ జాన్ సుందరరాజు, పెదపాటి విష్ణు, ఉండమట్ల జగన్, గారపాటి శ్రీనివాసు, బొబ్బా రామకృష్ణ, కంటిపూడి సుభాష్, కంటిపూడి గంగాధరరావు, తొర్లపాటి ప్రసాద్, పోసిపో వినోద్, గెద్దాడ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సరికొత్త వెలుగులు నింపాలి-ఎమ్మెల్సీ తోట.



**మండపేట. పెన్ పవర్. జనవరి 12:**సంక్రాంతి అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపి సుఖసంతోషాలతో విలసిల్లాలని జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పేర్కొన్నారు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలన్నారు. భోగి భోగ భాగ్యాలు సంక్రాంతి సందడి కనుమ మధురమైన జ్ఞాపకాలను తెచ్చిపెట్టాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైసీపీ కుటుంబ సభ్యులు, వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనాధికారులు, అభిమానులకు పేరుపేరునా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్.ఎస్.బీసీ కన్వెన్షన్ లో అంబరాన్నంటిన ముందస్తు సంక్రాంతి సంబరాలు





**కొత్తపేట,పెన్ పవర్, జనవరి12:**స్థానిక ఆర్.ఎస్.బీసీ కన్వెన్షన్ హాల్లో జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి, సిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు.నేటి తరానికి తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను తెలియజేయాలని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు.

ఈ వేడుకల్లో మహిళలు, యువతులు పట్టు చీరలు, లంగావోణిలతో సాంప్రదాయ దుస్తుల్లో కనువిందు చేయడంతో తెలుగుదనం ఉట్టిపడింది. వేడుకల్లో భోగి మంటలు, డూడు బసవన్నల గంగిరెద్దు విన్యాసాలు, హరిదాసు కీర్తనలు, గరగ నృత్యాలు, భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి బి .స్వర్ణ కు గ్రైండర్, రెండోవ బహుమతి కె.మౌలిక త్రివేణికి గ్యాస్ స్టవ్, ముడవ బహుమతి బి.తేజశ్రీ కి కుక్కర్ ను పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి అందచేశారు. అలాగే మ్యూజికల్ చైర్స్, పిల్లలకు నిర్వహించిన పలు పోటీలలోని విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ, జి.పి.నాయుడు,అక్కల రిశ్వంత్ రాయ్, దాసరి వీర వెంకట సత్యనారాయణ,కొప్పుల వీర వెంకట సత్యనారాయణ మూర్తి (బూరిబాబు)కముజు వెంకటేశ్వరరావు,గుబ్బల సత్తిపండు,కట్టా నాగమోహన్, యనమదల శ్రీను,కముజు తాతజి,మామిడిశెట్టి వెంకటేష్,కడలి భీమా,బొంతు గౌరీ శంకర్ ,కొప్పిశెట్టి నాని,జోగి గని, కుడుపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# పిడకలమ్మా.. పిడకలు....

### భోగి పిడకలు...

**అనపర్తి పెన్ పవర్ జనవరి 12** సంక్రాంతి వచ్చిందటే గ్రామీణ ప్రాంతాల్లో సందడే సందడి... నెల గంట కొట్టిన దగ్గర నుంచి చిన్నారులలో ఏదో తెలియని ఉత్సాహం.. ఆవుపే డను సేకరించి చిన్న చిన్న పిడకల్లా గోడకు కొట్టించి అవి ఆరగానే పిడకలన్నింటినీ దండగా కట్టే వరకూ భీష్మించుక్కూర్చునే ఆనాటి చిన్నారులు ప్రస్తుత కానరావడం లేదు. నాటి పిల్లల కోసం అమ్మమ్మలు,తాతమ్మలు అవ్వలు ఎంతో ఆప్యాయంగా, శ్రద్ధగా భోగి దండ లను తయారు చేసేవారు. ఆ దండలను చూసి పిల్లలు ఎంతో మురిసిపోయేవారు. ప్రజలు జీవితం ఉరుకులు పరుగులు అయిపోయి సంస్కృతి, సంప్రదాయాలను ఆచరించేందుకు సమయం లేక బోగి పిడకలు కూడా తయారు చేసుకోలేక బజారులో కొంటున్నారు. సంక్రాంతి పండగ ముందు రోజు భోగి పండుగ గ్రామీణ, పట్టణ ప్రాంతాల లో ఎంతో వేడుకగా జరుపుకొంటారు. భోగి పండగ కు ప్రత్యేకత ఉంది. ప్రధాన విధులలో, కూడలి లో భోగి మంటలు వేస్తారు. కాలంతోపాటు అన్నీ మారిపోయాయి. చిన్నా రుల్లో ఆ ఉత్సాహం కానీ, సందడి కానీ ఏ కోశాన్నా కానరావడం లేదు. ఆనాడు పెరట్లో తయారయ్యే భోగి పిడకలదండలు నేడు అంగడిలో కొనుక్కునే ఖరీదైన వస్తువుగా మారిపోయింది. అప్పట్లో ఖర్చు లేకుండా తయారయ్యే భోగి పిడకల దండ..నేడు రూ.50ల నుంచి రూ.100ల వరకూ ధర పలుకుతోందంటే కాలం మారిందో.. డబ్బుల



విలువ పడిపోయిందో తెలియటం లేదు. ఎక్కువమంది భోగి పిడకల వ్యాపారం చేపట్టడంతో డిమాండ్ తగ్గిందని వారం రోజులుగా వ్యాపారం చేస్తున్న బేరాలు లేవని అనపర్తి కొత్తూరు కు చెందిన సత్తి కళావతి వాపోయారు. ఈ పరిస్థితి ఏ పట్టణాల్లోనో అనుకుంటే పొరపాటు.. పదహారణాల పల్లె వాతావరణం ఉన్న అనపర్తి పరిసర గ్రామాల్లో కూడా భోగి దండలను కొనుగోలు చేయాల్సి వస్తోంది. అనపర్తి మార్కెట్ లో కొందరు అమ్మకందారులు ఇలా భోగి పిడకలు తయారు చేసి భోగి పిడకలమ్మా భోగి పిడకలు అంటూ పల్లె పల్లెలకు తిరుగుతూ అమ్ముతుఉంటే కనీసం డబ్బు పెట్టినా ఈ భోగి పిడకలు లభిస్తున్నాయి.. అదే చాలంటూ పలువురు సొమ్ములు ఎంతో ఆనందంగా చెల్లించి కొనుగోలు చేసుకుని మరీ తీసుకు వెళుతున్నారు. సామాన్యుడు సైతం ఆన్లైన్ లో కౌ కేక్ పేరు తో అమ్మకాలు చేయడం మరింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి.

## గోదా రంగనాధుల కళ్యాణం ప్రారంభం





**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 12.** మండలంలోని వేళ్ళ చింతల గూడెం గ్రామంలో ఉన్న శ్రీ కోదండ రామాలయంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గోదారంగనాథుల కల్యాణ మహోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా సీతారాముల వారి ఆలయంలో గోదా రంగనాథులకు అభిషేకం, సహస్ర తులసీదళార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలు భక్తుల సంఖ్యలో పాల్గొన్నారు. సుదర్శన హోమంలో దుగ్గిరాల రజిని శ్రీనివాసరావు దంపతులు, శారద కొండల రాయుడు, సాయి ఈశ్వరి కొండలరావు, కావ్య చంద్రిక చైతన్య దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో హోమంలో పాల్గొని పూజలు చేపట్టారు. వద రంగనాథులకు సోమవారం ఉదయం కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు సుబ్రమణ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అల్లూరి చందన, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గోపాలపురంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 12.** గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఆ పాఠశాలలో 1997-1998లో విద్యను అభ్యసించిన విద్యార్థులు అంతా కలిసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమానికి సుమారు వందమంది వరకు హాజరయ్యారు. ఒకరినొకరు ఆప్యాయతగా పలకరించుకొని చలోక్తులు విసురుకున్నారు. అనంతరం ఆటపాటలతో అంతా ఆనందంగా గడిపారు. ఆనాడు ఈ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు వి.వి ప్రసాద్, సుశీల, కిషోర్, రత్న మనీ తదితరులు మాట్లాడారు. తమ వద్ద విద్యను అభ్యసించిన విద్యార్థులంతా అభివృద్ధి చెంది నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉండడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటా మధు కృష్ణ, రాపాక పని కిషోర్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కరాటం సమక్షంలో బాబ్జికి భరోసా ఇచ్చిన అధికారులు



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 12:**పంచాయితీ త్రాగునీటి ట్యాంక్ మరమ్మత్తులు చేస్తూ ప్రమాద బారిన పడిన బాబ్జికి కరాటం రాంబాబు, కరాటం సాయి ల ఆధ్వర్యంలో న్యాయం లభించింది అని తెలికిచెర్ల గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు (చిట్టి) శనివారం విలేకరులకు తెలిపారు. అయినాల బాబ్జి అనే వ్యక్తి త్రాగునీటి సరఫరా పథకం విభాగం ద్వారా ఆయ గ్రామపంచాయతీ త్రాగునీటి ట్యాంకులలో వచ్చిన సమస్యలకు వరమ్మత్తులు చేస్తూ ఉంటారు. ఆ క్రమంలోనే బుట్టాయిగూడెం మండలం తెల్లవారి గూడెం గ్రామపంచాయతీ లో ఉన్న ట్యాంక్ మరమ్మతులు పనులు చేస్తూ ఉండగా ప్రమాదవశాతం కింద పడ్డారు. అతనికి దెబ్బలు తగలడంతో జంగారెడ్డిగూడెంలోని ఒక ఆసుపత్రిలో చర్చి వైద్యం చేస్తున్నావని సర్పంచ్ తెలిపారు. అయితే బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితి అగమ్య గోచనముగా ఉందన్నారు. తెలికిచెర్ల గ్రామానికి చెందిన టిడిపి జనసేన నాయకులు బండి సుబ్బారావు, రుద్ర శ్రీనివాస్ లా సహకారంతో బుట్టాయిగూడెం వెళ్లి కరాటం రాంబాబును కలిసి పరిస్థితిని వివరించామన్నారు. అక్కడికి వచ్చిన సంబంధిత అధికారులు, పంచాయతీ వారు బాబ్జి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇవ్వడంతో సమస్యకు పరిష్కారం లభించింది అన్నారు. ఈ సందర్భంగా కరాటం రాంబాబు ,సాయి లకు అధికారులకు బాబ్జి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది వీరే



గంగవరం, పెన్ పవర్, జనవరి 12: గంగవరం మండలం అడ్డపల్లి వద్ద హైవే పై శనివారం రాత్రి జరిగిన రోడ్ ప్రమాదం వివరాలను ఆదివారం ఎస్ఐ బి. వెంకటేష్ తెలిపారు. బైక్, ఆటో ఢీ కొనడంతో ప్రమాదం జరిగిందని ఈ ప్రమాదంలో గంగవరం మండలం రాజుపేటలొద్ది గ్రామానికి చెందిన బైక్ నడుపుతున్న రామలింగేశ్వరరావు, బైక్ వెనుక కూర్చున్న అడ్డతీగల మండలం పెద్ద మునకనగడ్డ గ్రామానికి చెందిన కె పెంటన్నదొరలు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందన్నారు.



## వివేకానంద బోధనలు యువతకు ఆదర్శనీయం: స్వామి మహేశ్వరానంద భారతి





ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 12: స్వామి వివేకానంద బోధనలు యువతకు ఆదర్శనీయమని స్వామి మహేశ్వరానంద భారతి అన్నారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గ్రామ సచివాలయం వద్ద జాతీయ యువజన దినోత్సవము స్వామి వివేకానంద యూత్ ఘనంగా ఆదివారం నిర్వహించారు. స్వామి వివేకానంద 162 వ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిద్గగనానంద గీతాశ్రమం శ్రీస్వామి మహేశ్వారానంద మాట్లాడుతూ యువతకు వివేకానంద ఆదర్శప్రాయుడనీ,సనాతన ధర్మాన్ని,హైందవ సాంప్రదాయాలు,ఆచారాలను ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడని అన్నారు. యువతకు పట్టుదల,ఏకాగ్రత ముఖ్యమని అన్నారు. ప్రపంచ దేశాలకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు విలువలను తన ప్రసంగాల ద్వారా చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు,పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి,వివేకానంద యూత్ గౌరవ అధ్యక్షులు పెదకాపు,యూత్ సభ్యులు అనపర్తి మణి కుమార్,కూటమి నాయకులు సంగన ప్రభూజీ ,వెలుగూరి హరేరామ, విగ్రహ దాత సాగి బంగార్రాజు, బచ్చల నాగ శివ, మేడిది సింహాచలం,వనుం శ్రీనివాస్,అచ్చే వీరబాబు,అనపర్తి దుర్గాప్రసాద్,సాగి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం.





ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 12: మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ఎస్ సి కోలని లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైంన షేక్ నబీ, షేక్ నాగూర్ మీరా లకు చెందిన తాటాకు ఇళ్లు ఆదివారం తెల్లవారుజామున దగ్ధమైంనాయి. ఈ ఘటన లో నిలువ నీడ లేక కట్టు బట్టలతో మిగిలిపోయిన బాధ్యత కుటుంబాలను దాతలు ఆర్థిక సాయం చేసి ఆదుకున్నారు. వీరు స్థానికంగా దేవుని బొమ్మలు స్టిక్కర్లు అమ్ముకొని పొట్ట నిప్పుకుని జీవనం సాగించే రెండు కుటుంబాల బాధను గుర్తించిన వివేకానంద స్వామి సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం కూరగాయలు అంద చేయగా, గ్రామానికి చెందిన అడప సుబ్రహ్మణ్యం 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంక్రాంతి సమయంలో ఈ కుటుంబానికి ఇటువంటి నష్టం జరగటం చాలా దురదృష్టకమని సేవా సమితి అధ్యక్షులుమైరాల నాగేశ్వరరావు, అడపా సుబ్రహ్మణ్యం సానుభూతి తెలిపారు. మీ కుటుంబాన్ని అధికంగా ఆదుకోవాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో గోసా నూకరాజు, బిరుసు వీరబాబు, పాల్గొన్నారు. ఎవరైనా దాతలు వీరికి సహాయం చేయదలుచుకుంటే ఫోన్ నెంబర్లను సంప్రదించాలని సేవాసమితి సభ్యులు కోరారు.
6303309600 షేక్ నబీ..
7661020591 షేక్ నాగూర్ మీరా..

## కనీసం కందిపప్పు ఇవ్వడంలేదు




గోకవరం, పెన్ పవర్, జనవరి 12 : చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రోజునే క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక, రంజాన్ తోఫాలు ఖచ్చితంగా ఇస్తారని ప్రజలందరూ ఆశించారు.అయితే సంక్రాంతి కానుక కాదుకదా రేషన్ లో ఈనెల కందిపప్పు కూడా లేకుండా చేశారు.నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ సమయంలో ప్రభుత్వం కనీసం సంక్రాంతి కానుకగా వంటనూనె, శనగపప్పు, బెల్లం ఇస్తారని ఆశపడ్డామని కనీసం కందిపప్పు కూడా ఇవ్వలేదని మహిళలు నిరుత్సాహం చెందుతున్నారు.

## నవోదయలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 12 : జాతీయ యువజన దినోత్సవాన్ని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయాలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలో నిరాశ, నిస్పృహలు పోగొట్టేందుకు వివేకానందుడు చెప్పిన బోధనలు ఆదర్శప్రాయమని, విద్యార్థులు ఆయన అడుగుజాడల్లో నడచి దేశ ఖ్యాతిని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సనపల సత్యనారాయణ, వి. జగన్ మోహన్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నిం పేట జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన.



ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 12: చిన్నిం పేట జీడిపిక్కల ఫ్యాక్టరీ కార్మికుల ఆందోళన ఆదివారం నాటికి 59వ రోజుకు చేరింది. మండల పరిధి చిన్నింపేట జీడిపిక్కల కార్మికుల పోరాటం ఆదివారానికి 59వ రోజుకు చేరుకుంది. ఈ శిబిరానికి సిఐటియు జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు దువ్వా శేషుబాబ్జి,చెక్కల రాజ్ కుమారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సుమారుగా రెండు నెలల పాటు పోరాడుతున్న ప్రభుత్వంలో, యాజమాన్యంలో ఎటువంటి స్పందన లేదని అన్నారు. కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగుతుందని, కార్మికులకు అండగా సిఐటియు ఉంటుందని అన్నారు. పండుగ నాలుగు రోజులు జరుగుతున్న సందర్భంగా ఈ పోరాటాన్ని 18వ తేదీ వరకు వాయిదా వేయడం జరిగిందని అన్నారు.యాజమాన్యం స్పందించకుంటే ఈ పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. ఒకపక్క కార్మికులు రోడ్డు మీద పడుతున్న ఈ రాష్ట్ర సీఎం, డిప్యూటీ సీఎంలకు కార్మికుల ఆవేదన అర్థం కాకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క కొత్త పరిశ్రమలంటూ చెబుతున్న ఎన్ డి ఏ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిశ్రమలు మూసేస్తే అన్యాయం అని ప్రశ్నిస్తే సమాధానం లేదని అన్నారు. కార్మికులకు న్యాయం చేయమని అడిగిన వారిపై అక్రమ కేసులు పెట్టి బెదిరించడం సరికాదని అన్నారు .బెదిరింపులు ,కేసులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. కార్మికులకు న్యాయం చేసే వరకు పోరాటం విరమించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు రొంగల ఈశ్వరరావు, కార్మికులు లోవరాజు, వీరబాబు, ధర్మజీ,రామదుర్గ, ఒ దుర్గప్రసాద్,భాగ్యలక్ష్మి, పాపారత్నం కార్మికులు పాల్గొన్నారు.

## కేరళను తలదన్నే రీతిలో డ్రాగన్ పడవ పోటీలు.





కోనసీమ అందాలు లో సంక్రాంతి సంబరాలు

ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 12:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలంలో సర్ ఆర్థర్ కాటన్ సంక్రాంతి సంబరాలు– గోదావరి ట్రోఫీ అంగరంగ వైభవంగా జరుగుచున్నది.రెండవ రోజు ఘనంగా జరిగిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు,కేరళను తలదన్నేలా ఆత్రేయపురం కెనాల్ లో డ్రాగన్ పడవ పోటీల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు ప్రదానం చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు,జెండా ఊపి పోటీలను ప్రారంభించారు.
ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్,పత్సమట్ల ధర్మరాజు,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ
సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆత్రేయపురంలో నిర్వహించారు.సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు రెండవ రోజు ఘనంగా జరిగాయి.కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో అది వారం జరిగిన డ్రాగన్ పడవ పోటీలు కేరళను తలదన్నే రీతిలో సాగింది.పోటీలను తిలకించేందుకు పెద్ద ఎత్తున జనం తరలిరావడంతో ఆత్రేయపురం – అమలాపురం ప్రధాన కెనాల్ పోటెత్తినట్లయింది. ఈ పోటీలను తిలకించేందుకు రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్,ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ తదితరులు హాజరై పడవల పోటీలకు జెండా ఊపి ప్రారంభించారు.పడవల పోటీల్లో పాల్గొన్న వారికి ఇచ్చే బహుమతి పతకాలను ఎమ్మెల్యేలు వరప్రసాద్,ధర్మరాజు ఆవిష్కరించారు.రావులపాలెంకు చెందిన రాచకొండ శ్రీనివాస్ కుమారుడు సతీష్ ఎమ్మెల్యే సత్యానందరావు పై అభిమానంతో గాయకులతో పాడించిన పాటను,వీడియోను ఎమ్మెల్యేలు వరప్రసాద్,ధర్మరాజులు విడుదల చేశారు.అనంతరం పడవల పోటీలలో పాల్గొన్న విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బహుమతుల ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఉత్కంఠ భరితంగా సాగిన డ్రాగన్ పడవ పోటీలలో సెమీ ఫైనల్స్ కు ఎంపికైన బృందాలు
1) జ%శీ%గారెడ్డి గూడెం జైంట్
2) పల్నాడు తందర్స్
3)%చీ=% ఈగెల్స్
4) కోటిపల్లి చీతాస్
5) పల్నాడు ఫాంతెర్స్
6) కృష్ణా లయన్స్ గోదావరి ట్రోఫీ లో భాగంగా డ్రాగన్ పడవల పోటీలు అత్యంత కన్నుల పండుగ నిర్వహించినారు ఈ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచిన పోటీదారులకు ఫైనల్స్ విజేతలుగా కార్యనిర్వాహకులు ప్రకటించారు.ఫైనల్స్ విజేతలుగా నిలిచిన వారు జ%శీ%గారెడ్డి గూడెం సంబంధించిన జైంట్ టీమ్ ,పల్నాడు తండర్స్ టీమ్, ఎన్.టీ.ర్ ఈగెల్స్ టీమ్ , కోటిపల్లి చీతాస్ టీమ్,పల్నాడు ఫాంతెర్స్ టీమ్ ,కృష్ణా లయన్స్ టీమ్ లు ఫైనల్స్ విజేతలుగా గోదావరి ట్రోఫీ లో నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, కరుటూరు నరసింహారావు, ముళ్ళ పూడి భాస్కరరావు, కేవీ సత్యనారాయణ రెడ్డి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి.



ఆలమూరు, పెన్ పవర్, జనవరి 12:మండలంలోని జొన్నాడ గ్రామంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకమని శ్రీ విఘ్నేశ్వర లారీ ట్రాన్స్పోర్ట్ సభ్యులు పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో గ్రామంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు ఆదివారం నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంద్ర నాగమోహన్ రెడ్డి, తాడి మెహర్ ఆదిత్య రెడ్డి,తాడి శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లి పోటీలు



కుక్కునూరు,పెన్ పవర్, జనవరి 12 :సిపిఐ పార్టీ శత జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కుక్కునూరు లో ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో ప్రధమ బహుమతి వెండి పట్టీలు కొవ్వాల చాందిని గెలుచుకోగా,రెండు మూడు,బహుమతులు వెండి గిన్నెలు ఇవ్వడం జరిగింది.ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి. వెంకటాచారి,జిల్లా సమితి సభ్యులు కొన్నె.లక్ష్మయ్య పాల్గొనగా,కన్సోలేషన్ బహుమతుల దాతలు ముప్పాల శివయ్య, పిచ్చుక.రాజు,చిలకాల. కృష్ణర్జున్,కుండా పండు అందజేశారు.

## యువత క్రీడల పై దృష్టి పెట్టాలి. సర్పంచ్ నాగరాజు



గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, జనవరి 12.
సంక్రాంతి సమయంలో యువత వ్యసనాలకు గురికాకుండా సాంప్రదాయ బద్ధమైన ఆటలపై దృష్టి పెట్టాలని నియోజకవర్గంలోని తెలికిచర్ల గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు హితవు పలికారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామస్తుల సహకారంతో క్రికెట్ పోటీలు ఏర్పాటు చేశారు. పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించడం వల్ల జీవితంలో ఎంతో అభివృద్ధి చెందవచ్చు అన్నారు. క్రీడల ద్వారా ఎందరో క్రీడాకారులు నేడు ఎంతో ఉన్నత మైన స్థితిలో ఉన్నారన్నారు. నేటి యువత అటువంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఆటలో రాణించాలన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా జరిగే కోడిపందాలు, జూదం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. నాలుగు జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో తాండవ జట్టు విజయం సాధించగా సత్తిపండు జట్టు రన్నరుగా నిలిచిందన్నారు. ప్రథమ స్థానం సాధించిన జట్టుకు ఐదువేల రూపాయలు, రన్నర్ గా నిలిచిన జట్టుకు 2500 రూపాయలు నగదు అందించారు. ఈ టోర్నమెంటుకు గ్రామ సర్పంచ్ నాగరాజు 5000 రూపాయలు, టిడిపి తరపున 5000 రూపాయలు, జనసేన తరుపున 5000 రూపాయలు, అలాగే గ్రామానికి చెందిన సుంకర సుబ్బారావు1000 ఆర్థిక సహాయాన్ని అందించారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు సీనియర్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సుంకర రామకృష్ణ, జనసేన నియోజకవర్గం నాయకులు రుద్ర శ్రీను, మాజీ సర్పంచ్ సీమకుర్తి రాము, గ్రామ ప్రముఖులు వీరమల్ల అనిల్ కుమార్, వంకిన రామ్మోహన్రావు, ఆకుల వివేక్, గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు, క్రీడాకారులుతదితరులు పాల్గొన్నారు.

# గోకులం పథకం రైతులకు ఒక వరం

● ప్రారంభ కార్యక్రమంలో జియ్యమ్మవలస ఎంపీపీ బొంగు సురేష్...





**కురుపాం / జియ్యమ్మవలస, పెన్ పవర్, జనవరి -12 .**
గోకులం పథకం రైతులకు ఒక వరమని జియ్యమ్మమండలం ఎంపీపీ బొంగు సురేష్ అన్నారు ఆదివారం మండలంలోని దంగభద్ర గ్రామం లో మినీ గోకులం పథకం ద్వారా గోశాల ను ఆయన ప్రంబించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బొంగు సురేష్ మాట్లాడతూ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శ్రీ దత్తి లక్ష్మణరావు, నియోజవర్గం కాపు సంఘం అధ్యక్షులు లంక గోపాలం, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసర రామారావు నాయుడు , దంగభద్ర సర్పంచ్ జోగి భుజంగరావు మాజీ ఎంపీటీసీ బుడిత గోవింద రావు గారు, అల్లువాడ సర్పంచ్ బొంగు పరిసి నాయుడు , మండల పార్టీ ఉపాధ్యక్షులు లచ్చిరెడ్డి సుదర్శన్ రావు , వావిలపల్లి పారినాయుడు , గుణుపూర్ జగన్నాథం నాయుడు , బడే సత్యం నాయుడు , మండల రమా శంకర్ , జనసేన పార్టీ నాయకులు వావలపల్లి రాజేష్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా కురుపాం జేమ్స్ క్లబ్ ఆత్మీయ కలయిక...

పాల్గొన్న సభ్యులు, క్రీడా కారులు...





**కురుపాం ,పెన్ పవర్, జనవరి -12,** కురుపాం జెమ్స్ క్లబ్ ఆత్మీయ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కోలా చిరంజీవి మాట్లాడుతూ ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న జెమ్స్ క్లబ్ ద్వారా క్రీడలు తోపాటు సామాజిక కార్యక్రమాలు గతంలో మాదిరిగా పునఃప్రారంభించాలని సూచించారు. ఇటీవల మృతి చెందిన పలువురు మెంబర్ లకు సంతాపం వ్యక్తం చేశారు.

అనంతరం షటిల్ బ్యాడ్మింటన్ లో ప్రస్తుతం నేషనల్ అండర్ 19 ఆడుతున్న పంట్ల అభిరాం ,పంట్ల చక్రవర్తి లకు ఘనంగా సన్మానించారు. అలాగే క్లబ్ సీనియర్ మెంబర్ ఇటీవల పదవీవిరమణ పొందిన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ మాధవరావు చౌదరి , అలాగే విశ్రాంత ఆరోగ్య మిత్ర విజయానంద్ శాంతో లను శన్మానించారు. రెండేళ్ల తర్వాత ఆత్మీయ కలయిక జరగడం తో సభ్యులు రోజంతా ఆనందంగా గడిపారు.కార్యక్రమంలో కార్యదర్శి నెల్లి శ్రీనివాస్ ,సీనియర్ సభ్యులు దివాకర్ మాస్టారు ,కిమిడి రామరాజు ,జామి దేవీప్రసాద్, లక్ష్మీ నారాయణ ,ప్రకాష్ ,కోలా రంజిత్ కుమార్ ,ఆకుల జగధీశ్వర రావు ,బులుసు రవి ,తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో కోడిపందాలు బరులు ధ్వంసం చేసిన సీఐ శేఖర్ బాబు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి12:**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం పరిధిలో ఏర్పాటు చేసిన కోడిపందాలు బరులను పట్టణ సీఐ శేఖర్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు ధ్వంసం చేశారు.కోడిపందాలు, పేకాట గుండాటలు ఆడుటం నిర్వహించుట, పాల్గొనుట చట్టరీత్యా నేరం కావున అట్లు చేసిన యెడల వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడునని కోనసీమ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు బి. కృష్ణారావు ఇదివరకే హెచ్చరికను జారీ చేసియున్నారు దానిని అనుసరించి స్థానిక పోలీసులు రెండు రోజుల ముందు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించ వద్దని పోలీసులు ఫ్లెక్సీలు,మైక్ లో ప్రచారం ఏర్పాటు చేసినప్పటికీ, పోలీసు ఆదేశాలను బేఖాతరు చేస్తూ కోడిపందాలు గుండాట్లు నిర్వహించేందుకు కొంతమంది సంస్థలు, వ్యక్తులు బరులును ఏర్పాట్లు చేశారు. ఈ బరులును, స్థావరాలను పోలీసులు గుర్తించి వాటిని ధ్వంసం చేశారు.జిల్లాలోని రైతులు గాని మరే ఇతర భూ యజమానులు గాని వారి యొక్క స్థలములలో కోడిపందాలు గాని, గుండాట, పేకాట, రికార్డింగ్ డాన్స్, అశ్లీల నృత్యాలు మరే ఇతర అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించుటకు అనుమతించరాదు. అలా అనుమతించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్థానిక సీఐ శేఖర్ బాబు హెచ్చరించారు.





# యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్ , జనవరి - 12:**
స్వామీ వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ఆ దిశగా పయనించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని జట్టు ఆశ్రమంలో నిర్వహించిన యువజనోత్సవాల వేడుకలకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా స్వామీ వివేకానంద విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలను తిలకించారు. వివేకానంద వేషాధారణతో రిత్విక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని నలు దిక్కులా చాటి చెప్పి యువతకు స్ఫూర్తిగా నిలిచినందున ఆయన జయంతిని జాతీయ యువ దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. వివేకానంద జీవిత చరిత్ర, సూక్తులు యువతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగస్వాములై వ్యక్తిత్వ వికాసానికి యువత కృషి చేయాలన్నారు. వివేకానంద ప్రేరణతో క్లిష్ట పరిస్థితులను కూడా ఆత్మవిశ్వాసంతో సానుకూలంగా మార్చుకోవాలని హితవు పలికారు. ప్రతి వ్యక్తిలో శక్తి సామర్థ్యాలు దాగి ఉంటాయని లక్ష్యం సాధించాలన్న దృఢ సంకల్పం ఉంటే జీవితంలో ఎలాంటి వడిదుడుకులమైన దీటుగా ఎదుర్కొని గమ్యస్థానం చేరుకోవచ్చని యువతలో స్ఫూర్తినింపారు. వివేకానంద మంచి మాటలను కార్యదీక్షతో ఆచరిస్తే జీవితంలో సమున్నత వ్యక్తిగా ఎదగవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. జట్టు స్వచ్ఛంద సంస్థ సహకారంతో సుందర పార్వతీపురంగా తీర్చిదిద్దేందుకు సంఘంగా ఏర్పడిందన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల యువత వాళ్ళ ఇంటర్నల్ గా ఏర్పడి చెత్త, వ్యర్థాల సేకరణ జరిగేలా సమష్టిగా భాగస్వామ్యం కావాలని అన్నారు.
అనంతరం కోల్కతాలో నిర్వహించిన జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో బంగారు, రజిత, కాంస్య పతకాలు గెలుపొందిన క్రీడాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.
జట్టు ఆశ్రమంలో నిర్వహించిన వక్తృత్వ, వీధినాటకాల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వఛ్ఛంధ ప్రోగ్రామ్ అడ్వైజర్ శ్రీనివాసన్, సెట్విజ్ సీఈవో బి.రామ్ గోపాల్, జట్టు ఆశ్రమ నిర్వాహకులు జీ.పద్మజ, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టీయు ఆధ్వర్యంలో నవోదయ నమూనా పరీక్షలు



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 12) :**నవోదయ పోటీ పరీక్షలలో పాల్గొనబోయే విద్యార్థులకు పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నమూనా పరీక్షలు నిర్వహించారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పాల్గొన్నట్లు పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు డి గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న నవోదయ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో విద్యార్థులలో మానసిక ఆందోళన, భయం పోగొట్టడమే కాకుండా ప్రశ్న పత్రంపై ఒక అవగాహన కలుగుతుందనే ఉద్దేశంతో ఈ పరీక్షలు నిర్వహించిన్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా ఈ పరీక్షలలో మొత్తం అన్ని ప్రశ్నలకు సమాధానం రాసే విధంగా సమయపాలన ఏ విధంగా పాటించాలని అంశంపై విద్యార్థులకు మంచి అవగాహన కలిగిందని గోపినాద్ అన్నారు. పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ నమూనా పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పరీక్షలకు విద్యార్థుల నుండి మంచి స్పందన వచ్చిందన్నారు. నమూనా ప్రశ్న పత్రాన్ని సీనియర్ ఉపాధ్యాయులు అద్భుతంగా సిద్ధం చేశారని తల్లిదండ్రుల నుంచి అభినందనలు వచ్చాయని గోపీనాథ్ తెలిపారు. ఈ పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్ గా ఏ.రమణమూర్తి, కురచ రమణ, ధనిమిరెడ్డి అప్పలనాయుడు, యు.శ్రీనివాస్, డివిఆర్ మూర్తి లు సహకరించారని గోపినాథ్ తెలిపారు.

# దేవాలయ దుకాణ సముదాయాలు ను ప్రారంబించిన ఎమ్మెల్యే జగదీశ్వరి...





**కురుపాం / గరుగుబిల్లి, పెన్ పవర్, జనవరి -12,**పార్వతీపురం మన్యం జిల్లాలోని గరుగుబిల్లి మండలంలోని తోటపల్లి దేవస్థానం టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్, జ్ఞాన జ్యోతి ఆధ్యాత్మిక గ్రంథాలయం, దుకాణ సముదాయాలును కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే,విప్ తోయక జగదీశ్వరి ఆదివారం ప్రారంభించారు, స్వామి వారిని దర్శించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు, అనంతరం తోటపల్లి దేవస్థానం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.అనంతరం దేవాలయ కేలండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఆలయాలకు మంచి రోజులు వచ్చాయన్నారు. తోటపల్లి దేస్థాన అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

# రాజుగారి దొంగలు వచేస్తున్నారు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 12 :**
హీటాసో ఫిల్మ్ కంపెనీ బ్యానర్ పై..లిఖిత నడి మింటి సమర్పణలో నడిమింటి బంగారు నా యుడు నిర్మించిన రాజు గారి దొంగలు చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేసింది. లోహిత్ కళ్యాణ్, రాజేష్ కొంచాడ, జోషిత్ రాజ్ కుమార్, కైలాష్ వేలాయుధన్, పూజా విశ్వేశ్వర్, టివి రామన్, ఆర్కే నాయుడు ప్రధాన పాత్ర ధారులు గా తెర కెక్కించిన మంచి ఎంటర్టైనర్ సినిమా రాజుగారి దొంగలు సినిమాను తెలుగు ప్రేక్షకులు ఆదరించాలని చిత్ర దర్శకుడు లోకేష్ రనల్ హిటాసో కోరారు. చిత్ర ప్రమోషన్ లో భాగంగా సినిమా టీం ఆదివారం నగరంలోని దొండపర్తి ద్వారక ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో డబ్బు యొక్క ప్రాధాన్యత తెలుపుతూ, నలుగు రు స్నేహితుల మధ్య డబ్బు విషయంలో జరిగే పలు సంఘటనలతో సూరాడ బ్రహ్మ అజయ్, సుమంత్ పల్లటి రచించగా నడిమింటి బంగారు నాయుడు దీన్ని నిర్మించా రన్నారు. విశాఖ పరి సర ప్రాంతాల్లోనే, విశాఖ వాసులతోనే సుమారు ఒకటిన్నర సంవత్సరం శ్రమించి ఈ చిత్ర నిర్మిం చామన్నారు. ఈ చిత్రంలోని గేయ రచయిత భాస్కర్ భట్ల రచించిన పైసలేరా,పైసలేరా అనే పాటను సంక్రాంతి సందర్భంగా ఆదివారం విడు దల చేశా మన్నారు. ఈ పాటకు ప్రజల నుంచి మంచి రెస్పాండ్ వచ్చిందన్నారు. అలాగే త్వర లోనే విడుదల కానున్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించి దీన్ని మంచి విజయవంతం చేయాల ని కోరుతున్నామన్నారు.

# మారథాన్ ఆధ్వర్యంలో.. ఫైవ్ కె రన్ ప్రారంభించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు







**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 12 :** శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద యూత్ మారథాన్ ఆధ్వర్యంలో ఫైవ్ కె రన్ కార్యక్రమాన్ని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. గాజువాక డిపో దగ్గర స్వామి వివేకానంద విగ్రహం వద్దనుండి మల్కాపురం వరకు యూత్ రన్ నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యఅతిథిలగా గౌరవ ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి కాశీ విశ్వనాథరాజు, మరియు అత్యధికంగా యువత పాల్గొన్నారు. ఈ యొక్క మారథాన్ రన్ లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి ప్రభుత్వ విప్ శ్రీ.గణబాబు గారి చేతుల మీదుగా మెడల్స్ బహూకరించారు.



# ఫైనాన్షియల్ లిటరసీ ఇంక్లూజన్ అండ్ సైబర్



## సెక్యూరిటీ చాలా అవసరం సీ.పీ శంఖ బ్రత బాగ్చి

**ఏ.యూ, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 12 :**అక్రమ, అనైతిక సాంకేతిక నిపుణులు బరితెగించి అడ్డదారుల్లో బ్యాంకు వినియోగ దారులను నిలువు దోపిడి చేస్తున్నారని, అలాం టి వారి ఆట కట్టించాలంటే వినియోగదారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి పేర్కొన్నారు. మాజీ ఎంపీ జీవిఎల్ నరసింహారావు ఏయు గ్రౌండ్స్ లో అట్టహాసంగా నిర్వహిస్తున్న మహా సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న మెగా ఈవెంట్ ఆన్ ఫైనాన్షియల్ లిటరసీ ఇంక్లూజన్ అండ్ సైబర్ సెక్యూరిటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అక్రమ అనైతిక సాంకేతిక నిపుణులు బరితెగిం చి అడ్డ దారుల్లో బ్యాంకు వినియోగదారులను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. వారు సైబర్ క్రైమ్ చేయడంలో స్కిమ్మింగ్, హ్యాకింగ్, మెయి ల్ స్పూఫింగ్, ఫిషింగ్ లేదా విషింగ్, డీప్ వెబ్, డార్క్ వెబ్ తదితర అనైతిక పద్ధతుల ద్వారా కోట్లు కొల్లగొడుతున్నారని హెచ్చరించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపి మెసేజ్ లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ షేర్ చెయ్యడం కానీ, చెప్పడం కానీ చెయ్య రాదన్నారు. తెలియ ని వారి నుంచి వచ్చే మెసేజ్ లను, ఆన్లైన్ లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చెయ్య రాదన్నారు. గత సంవత్సరం అక్టోబర్25వ తేదీన మన ప్రధాని నరేంద్ర మోడీ మన్కీ బాత్ కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉం డాలని కోరారన్నారు. గత సంవత్సరం రాష్ట్రం లో 1250 కోట్ల రూపాయలు సైబర్ నేరగాళ్లు లూటీ చేశారన్నారు. ఒక్క విశాఖ నగరంలోనే గత సంవత్సరం 115 కోట్లు కొల్ల గొట్టారన్నారు. ఈ నూతన సంవత్సరంలో మొదటి వారంలోనే 10 కోట్లు మాయం చేశారన్నారు. అంతే కాకుం డా అధిక వడ్డీలు, రాబడులు ఇస్తామనే మోస పూరిత ప్రకటనల పట్ల కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆర్బీఐ జనరల్ మేనేజర్ పం కజ్ కుమార్ మాట్లాడుతూ డిజిటల్ అరెస్టు అంటూ దొంగ పోలీసు స్టేషన్లు, కల్పిత న్యాయ స్థానాలను చూపించి భయభ్రాంతులకు గురిచేసి కోట్ల రూపాయలు కాజేసే సైబర్ దుండగుల పట్ల సదా అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులు ఎప్పుడూ ఎవరికీ ఎటువంటి వివరాలు అడగ వని, వారికి అవసరమైతే వినియోగదారు ని తమ బ్యాంకుకే రమ్మంటా రన్నారు. సైబర్ మో సగాల్లపై నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సకాలంలో ఫిర్యాదు చేయాలన్నారు. ఎటువంటి మోసానికి గురవుతున్నా మని అనుమానం కానీ భయం కానీ కలిగినా సంబం ధిత బ్యాంకు అధికారులను నేరుగా కలవా లన్నారు. మీ ఆధార్ కార్డు వివరాలు లీకయ్యా యని, మీ బ్యాంకు ఖాతాలో తప్పుడు లావాదే వీలు జరిగాయని, మీ ఎటీఎం కార్డు బ్లాక్ అ య్యిందని వచ్చే మోసపూరిత కాల్స్ ను సులు వుగా నమ్మకండి. ఆ కంగారులో వారికి మీ అ కౌంట్ కు సంబంధించిన రహస్య సమాచారం ఇవ్వ వద్దన్నారు. ఎవరి అదిరింపు బెదిరింపుల కు భయపడి వారెవరికీ ఆన్లైన్లో అమౌంట్ ట్రాన్స్ఫర్ చేయొద్దన్నారు.

ఈ కార్యక్రమంలో సిడ్బి రీజినల్ జనరల్ మే నేజర్ వి.చంద్ర మౌళి, నాబార్డ్ డిజిఎం ఎం. ఎస్.ఆర్కె మూర్తి తదితరులు పాల్గొని ఆర్థిక అవగాహన కల్పించారు.

# భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేయాలని పిలుపు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 12:-**భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేయాలని సిపిఎం అల్లూరు జిల్లా కమిటీ విజ్ఞప్తిచేసింది, విద్యుత్తు గృహ వినియోగదారుల పైన 17,500 కోట్లు ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు, గత ఐదు సంవత్సరాలు వాడిన బిల్లు ప్రతి నెలలో పెంచబోతున్నట్లు ఆరోపించారు, నవంబర్, డిసెంబర్ నెల బిల్లులు పెంపుదల ఒకసారి చూస్తే అర్థమవుతుందన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు 200 యూనిట్లు లోపు ఉచిత విద్యుత్తు లేనట్టేనా అని అన్నారు, ప్రజలందరూ రేపు జరగబోయే భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు, అంతేకాకుండా గిరిజన ప్రాంతంలో మంగళవారం పెద్ద పండగ రోజున గిరిజనఆచార సాంప్రదాయాలు సాంస్కృతి ప్రతిభంభించేలాప్రతిగిరిజనఆదివాసిగ్రామంలో ఆట పాట గిరిజనసాంస్కృతినికొనసాగించాలనిఅన్నారు,మారుతున్న పరిస్థితుల రీత్యా గిరిజన సంప్రదాయపండుగలనుమర్చిపోతున్నామని ఇది మన గిరిజన సంస్కృతిని మర్చిపోవడమే నని అన్నారు, గిరిజన సాంప్రదాయాలు తో వచ్చిన పండగలను కాదని వేరే పండగలకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఇది గిరిజన ప్రాంతంలో మంచి సాంస్కృతి కాదని అన్నారు,

# తుంగలాం లో సంక్రాంతి సంబరాలు



**గాజువాక: పెన్ పవర్, జనవరి 12:** కాకి కుంచారావు జ్ఞాపకార్థం గత 30 సంవత్సరాలుగా తుంగలాం గ్రామంలో సంక్రాంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో మరియు గ్రామాభివృద్ధి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సాయంత్రం ఐదు గంటలకు 69వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి మరియు గ్రామాభివృద్ధి యువజన సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఇందులో మొదటి బహుమతి 15 వేల రూపాయలు రెండవ బహుమతి పదివేల రూపాయలు మూడవ బహుమతి 5000 రూపాయలు మరియు ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా కన్సొలేషన్ బహుమతులు ఇవ్వబడును .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నావప సింహాచలం పెట్లి అర్జున్ రావు విరోత్ వరాహ లరావు కొల్లి కుంచారావు, దూడ పాపారావు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు

## నేటి యువతలో క్రీడా స్ఫూర్తి అవసరం:-ఎమ్మెల్యే పల్లా




**గాజువాక: పెన్ పవర్ జనవరి 12:**సంపూర్ణ ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.పాత గాజువాక లంకా మైదానంలో మూడు రోజుల పాటు దివంగత మణి యాదవ్ మెమోరియల్ పేరిట విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఇందులో మొదటి స్థానాన్ని వేమన ఐటీఐ, ద్వితీయ స్థానాన్ని దేవాడ, తృతీయ స్థానాన్ని థర్డ్ ప్లేస్ కివిస్ జట్లు గెలుచుకున్నాయి.విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.సామాజిక సేవే ధ్యేయంగా పనిచేసిన మణి యాదవ్ అందరి హృదయాల్లో చిరస్మరణీయుడని,అతని ఆశయాలను పాటిస్తూ ఏటా ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం అని ప్రశంసించారు.కార్యక్రమంలో తెదేపా గాజువాక సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్,ఏఆర్ కనస్ట్రక్షన్స్ ప్రతినిధి రాజు,70 వ వార్డు తెదేపా ఇంచార్జ్ చట్టి గోపి తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్ర కాశ్మీర్ లంబసింగికి పోటెత్తిన పర్యాటకులు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి 12:-** ఆంధ్ర కాశ్మీర్ లంబసింగి కి సంక్రాంతి పండుగ సందర్భంగా పర్యాటకులు సందడి వాతావరణం నెలకొంది. వాతావరణం లో గడిచిన కొన్ని రోజులుగా మార్పులు రావడంతో ఈ ప్రాంతంలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో పర్యాటకుల రద్దీ పెరిగింది. ఆదివారం తెల్లవారుజామున కుటుంబాలతో కలిసి లంబసింగి చేరుకొని మంచు అందాలను, ప్రకృతి సోయగాలను ఆస్వాదిస్తూ కుటుంబాలతో పర్యాటకులు ఆనందంగా గడిపారు. లంబసింగి తో పాటు చెరువుల వినం వ్యూ పాయింట్ వద్ద పాలసముద్రాన్ని తలపించి మంచు అందాలని చూసి మురిసి సెల్ఫీలు ఫోటోలు తీసుకుని ఆనందంగా గడపడంతో పాటు తాజంగి జలాశయం వద్ద జిప్ లైన్ ఎక్కి బోట్ షికారు చేయడంతో సాయంత్రం వరకు ఈ ప్రాంతమంతా పర్యాటకులతో సందడిగా కనిపించి పండుగ వాతావరణం మైమరిపించింది.

## 12 వ వార్డు ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ శుభాకాంక్షలు

- టిడిపి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 12:** భోగి సంక్రాంతి కనుమ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు వార్డు ప్రజలకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు వార్డు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసిన తూర్పు నియోజకవర్గ 12వ వార్డు టిడిపి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు. సంక్రాంతి సందర్భంగా ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రంతో పాటు దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ శు భాకాంక్షలు ఆయన తెలియజేశారు.

# జీ.వీ.ఎం.సీ ని సందర్శించిన ట్రైనీ ఐ. ఎ ఎస్. లు





- జీ.వీ.ఎం.సీ అభివృద్ధి పనులను, ప్రాజెక్టులను వివరించిన అధికారులు.
- జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ డి.వి.రమణ మూర్తి.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 12. :** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థను 42 మంది ట్రైనీ ఐ.ఎ.ఎస్ అధికారులు ఆదివారం సందర్శించారని , జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ యొక్క అభివృద్ధి పనులు, ప్రాజెక్టుల పనితీరు, ఇతర వివరాలను జీవీఎంసీ ఉన్నతాధికారులు వారికి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో వివరించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి ఆదివా రం తెలిపారు,ఈ కార్యక్రమంలో ముందుగా ట్రైనీ ఐ. ఎ . ఎస్ అధికారులు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరం, మేయర్, కమిషనర్ ఛాం బర్ లను సందర్శించారన్నారు, అనంతరం జీవీఎంసీ సమావేశ మందిరంలో ట్రైనీ ఐ. ఎ . ఎస్ అధికారులు ,జీవీఎంసీ ఉన్నతాధికారులతో జీవీఎంసీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను , ప్రాజెక్టుల పనితీరు తదితర వివరణల కొరకు సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో 620 స్క్వేర్ కిలోమీటర్లు కలిగిన విశాఖ నగరంలో 8 జోన్ల లో, 98 వార్డులలో, 13,904 మంది జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు 24 లక్షల నగర ప్రజ లకు నిత్యం సేవలందించడం జరుగుచున్న దని వివరించడం జరిగిందన్నారు. నగరంలో 3087 కిలోమీటర్ల రోడ్లు, వాటి నిర్వహణ, ఇంజనీరింగ్ పనులు, టెండర్ ప్రక్రియ విధానం , 15 వ ఆర్థిక సంఘం నిధులు, చేపడుతున్న అభివృద్ధి పను లు, థీమ్ పార్కులు, రోడ్లు జంక్షన్ల అభివృద్ధి, నగరంలో విద్యుత్ ఆదాకు జీవీఎంసీ చేపట్టిన సోలార్ పవర్ ప్రాజెక్టుల వివరాలు ,ప్రజలకు నిత్యం కల్పిస్తున్న 400 ఎం.ఎల్డి మంచినీటి సరఫరా, వాటి వివరాలు, నీటి శుద్ధి కర్మాగా రాలు, శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించ దం,వాటి వివరాలు , జీవీఎంసీ కి చేకూరుతున్న ఆస్తి ,ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు , ఇత ర చార్జీల వివరాలు, నగరంలో గల గృహాలు వాణిజ్య సముదాయాల నుండి నిత్యం సేకరి స్తున్న వ్యర్థాలు, వాటి పునరుత్పాదన, వేస్ట్ టు ఎనర్జీ కర్మాగారం ద్వారా విద్యుత్తు తయారీ , సీజనల్ వ్యాధుల నిర్మూలనకు చేపడుతున్న కార్యక్రమాలు,నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధం ప్రజలు ప్రత్యామ్నాయ వస్తు వులు వినియోగించేలా చేపడుతున్న అవగాహ న కార్యక్రమాలు, నగరంలో భవనాలు ,గేటెడ్ కమ్యూనిటీలు, వర్టికల్ బిల్డింగుల నిర్మాణాలకు ఆన్లైన్ ద్వారా మంజూరు చేస్తున్న ప్లాన్ల వివరా లు, స్వచ్ఛ సర్వేక్షన్ లో పరిశుభ్ర నగరంగా విశా ఖ నగరానికి లభిస్తున్న సింగిల్ డిజిట్ ర్యాంక్ లు, సాధించిన అవార్డులు, నగర పచ్చదనాన్ని పెంపొందించేందుకు మిద్దితోటల నిర్వహణ , ప్రకృతి వైపరీత్యాలు సంభవించేటప్పుడు ముం దస్తుగా జీ.వీ.ఎం.సీ చేపడుతున్న కార్యక్రమాలు తదితర వివరాలను ట్రైనీ ఐ.ఏ.ఎస్ అధికారుల కు జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి.శివ ప్రసాదరా జు , ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్ ,పర్యవేక్షక ఇంజనీర్ కె.వి.ఎన్.రవి, డి ప్యూటీ సిటీ ప్లానర్ హరిదాసు, ఎస్ ఆర్ యు ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస రాజమణి క్షుణ్ణంగా వివరించారని అదనపు కమిషనర్ తెలిపారు. అనంతరం వి ఎమ్ ఆర్ డి ఏ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలనువి ఎమ్ ఆర్ డి ఏ జాయింట్ కమిషనర్ రమేష్ కుమార్ ఆదే శాల మేరకు శ్రీనివాస్ రాజమణి వారికి వివరించారన్నారు.అనంతరం ఖాళీ స్థలాల పన్నుల విధింపు , మంచినీటి సరఫరా తదితర వివరాలపై పలు సందేహాలను వ్యక్తం చేసిన ట్రైనీ ఐఏఎస్ అధికారులకు సంబంధిత అధికారులు వివరాలను తెలియపరచార న్నారు.

ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలనాయుడు , ఎస్ ఆర్ యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ అనుమతి లేకుండా పెట్రోల్ బంక్ నిర్మాణం పనులు ప్రారంభం







### దీనికి గ్రామసభ ఆమోదం వర్తించవా?

### పనులు ప్రారంభించడం చట్టవిరుద్ధమని ఆరోపించిన ఉప సర్పంచ్ వార్డు సభ్యులు

### ఉప సర్పంచ్ సోమేష్ కుమార్, వార్డు సభ్యులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 12:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామపంచాయితీ పరిధిలో ఏమి జరగాలన్న,ఏ వ్యాపారం చేయాలన్న,సదురు పరిశ్రమ పెట్టాలన్న అందుకు కావలసిన భవనములు నిర్మించుటకు నిబంధనలకు అనుగుణంగా గ్రామపంచాయితీ అనుమతి తప్పనిసరి.అలాంటిది పంచాయితీ అనుమతి లేకుండా పెట్రోల్ బంక్ నిర్మాణ పనులు ప్రారంభించడం చట్టవిరుద్ధమని రింతాడ గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ మడపల సోమేష్ కుమార్,వార్డు సభ్యులు ఆరోపించారు.గూడెం కొత్తవీధి మండలం,రింతాడ ఊబపాలం గ్రామంలో పెట్రోల్ బంకు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని ఆదివారం వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఎటువంటి నిర్మాణాలు/ఏది జరగాలన్న చట్టాలకు అనుగుణంగా దాని పరిధిలోనే జరగాలి.అది ఈ ప్రాంత నివాసి ఆదివాసి నిర్వహిస్తున్నప్పటికీ గ్రామపంచాయితీ అనుమతి తప్పనిసరి.గ్రామ పంచాయతీకి వచ్చిన అర్జీ నియమ నిబంధన ప్రకారం ఆ ప్రదేశం పెట్రోల్ బంక్ నిర్మించడానికి అనువుగా ఉన్నదా లేదా పరిశీలించి అనుమతి మంజూరు చేయుటకు పంచాయతీ కార్యదర్శి/సర్పంచ్ ఇస్తే సరిపోతుందా? ప్రజల ఆమోద యోగమైన గ్రామసభలు వీటికి వర్తించవా? ప్రజల ద్వారా రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులైన వార్డు సభ్యులకు తెలియపరచుకుండా అనుమతులు ఎలా ఇస్తారని రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ ఆరోపించారు.రెవిన్యూ అధికారులు ఈ విషయంపై మా దృష్టికి తెలియపరచకుండా బంకు అర్జీదారుడికి అనుగుణంగా భూపత్రాలు ఇవ్వడం సరికాదని పేర్కొన్నారు. పంచాయితీ పరిధిలో ఏం జరగాలన్న,గ్రామసభ నిర్వహించి ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉంటేనే ఆ తరువాత పాలకవర్గ సభ్యులు తీర్మానం చేసి నిబంధనల ప్రకారం అనుమతులు ఇవ్వాలి.కానీ అటువంటిదేమీ జరగకుండా అనుమతులు ఎలా ఇస్తారని రింతాడ ఉప సర్పంచ్ సోమేశ్ కుమార్ తో పాటు వార్డు సభ్యులు సాగిన జోగి పడాల్,గెమ్మెల పాల్స్, తగ్గి కాసులమ్మ,కంకిపాటి చంటి, కిల్లో ధనలక్ష్మి పత్రిక ప్రకటన ద్వారా ఆరోపించారు.

## గిరిజన యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ.




**చింతపల్లి పెన్ పవర్ జనవరి 12 :-**మండలంలో గల లోతు గడ్డ జంక్షన్ లో నిరుద్యోగ యువతీ యువకులకు ప్రగతి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు కంప్యూటర్ సెంటర్ డైరెక్టర్ ఎం నాగేంద్రబాబు తెలిపారు. పేద బరడ పంచాయతీ పరిధిలోగల లోతు గడ్డ జంక్షన్లో నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. నెల రోజులపాటు ఇచ్చే శిక్షణకు 18 నుండి 26 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులు అన్నారు. నెలరోజుల శిక్షణ అనంతరం సర్టిఫికెట్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని గిరిజన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలి

కోడి పందాలు, పేకాట, గుండాటలు మరియు ఇతర జూద క్రీడలు నిర్వహించే

వారి పై ప్రత్యేకంగా నిఘా పెట్టామన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,

గతంలో పేకాట, కోడి పందాలతో ప్రమేయం ఉన్న 109 మందిని గుర్తించి, మంచి ప్రవర్తన కోసం బైండోవరు చేసామన్న

సంప్రదాయ రీతిలో సంక్రాంతి నిర్వహించుకోవా లని ప్రజలకు పిలుపునిచ్చిన

క్షేత్ర స్థాయిలో కోడి పందాలు నిర్వహించే ప్రాంతాలను డ్రోన్స్ తో పర్యవేక్షిస్తామన్న జిల్లా ఎస్పీ




**విజయనగరం క్రైమ్ బ్యూరో, పెన్ పవర్ జనవరి 12 :** విజయనగరం జిల్లాలో కోడి పందాలు, పేకాట లు, గుండాటలు వంటి ఇతర జూద క్రీడలు ని ర్వహిస్తే, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు త ప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 12న హెచ్చరించారు.సంక్రాంతి పండగ పేరుతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జిల్లాలో కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తే చట్టపరమై న కఠిన చర్యలు తప్పవని, గతంలో పేకాట, కోడి పందాలతో ప్రమేయం ఉన్న 109 వ్యక్తుల ను ఇప్పటికే గుర్తించి, వారిని మండల ఎగ్జిక్యూ టివ్ మెజిస్ట్రేట్ వారి వద్ద మంచి ప్రవర్తనకు బైం డోవరు చేసామన్నారు. కోడి పందాలను నియం త్రించేందుకు హైకోర్టు ఆదేశాలతో మండల స్థా యిలో రెవెన్యూ, స్థానిక పోలీసులు మరియు జంతు సంరక్షణ కమిటీ సభ్యులతో ప్రత్యేకంగా కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. క్షేత్ర స్థా యిలో కోడి పందాలు నిర్వహణపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ జాయింట్ కమిటీలు నిఘా

పెట్టాయన్నారు. ఈ జాయింట్ కమిటీలు క్షేత్ర స్థాయిలో గ్రామస్థులతో సమావేశాలు నిర్వహిం చి, సంక్రాంతి పండగను సంప్రదాయ పద్ధతిలో నిర్వహించుకోవాలని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను చేపట్టవద్దని, వాటిలో భాగ స్వాములు కావద్దని, పోలీసుశాఖకు సహకరించాలని కోరుతున్నామన్నారు. కోడిపందాలు, పేకాటలు నిర్వహించడం,బెట్టింగులకు పాల్ప డడం చట్టరీత్యా నేరమని, వాటికి దూరంగా ఉండాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా, ప్రోత్సహించినా ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇందుకుగాను కోడి పందాలు నిర్వహించే వారిపై నా, కోడి కత్తులను తయారు చేసే వారిపైనా, కోడిపుంజులకు కత్తులు కట్టిన వారిపైనా నిఘా పెట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో కోడి పందాలు నిర్వహించే ప్రాంతాలను డ్రోన్స్ తో పర్యవేక్షిస్తా మని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

పండగలకు స్వంత గ్రామాలకు వెళ్ళే ప్రజలు ప్లే స్టోర్ నుండి ఎల్.హెచ్.ఎం.ఎస్. మొబైల్ యాప్ ను డౌన్లోడు చేసుకొని, ఎల్.హెచ్.ఎం.ఎస్. సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సౌకర్యం అందుబాటులో లేని ప్రాంత ప్రజలు

తమ ఇండ్లపై పోలీసులు నిఘా పెట్టే విధంగా స్థానిక పోలీసులకు సమాచారాన్ని అందించాల న్నారు. ఇండ్లలో విలువైన వస్తువులను ఉంచ వద్దని, సాధ్యమైనంత వరకు వాటిని తమతో తీసుకొని వెళ్ళడం లేదా బ్యాంకు లాకర్లలో భద్ర పర్చు కోవాలని ప్రజలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.

# సిపిఐ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారంపై ఊతమివ్వండి.





- ఉద్యమానికి చిరు విరాళాలు ఇవ్వండి
- సిపిఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ.

**చింతపల్లిపెన్ పవర్ జనవరి 12:-** నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేసే భారత కమ్యూనిస్టు పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి ఉద్యమాలకు ఊతమివ్వాలని ఆ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ అన్నారు. ఆ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో మాస్ కలెక్షన్ (పార్టీ విరాళాల వసూలు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే విరాళాలపై ఆధారపడి ప్రజా సమస్యల పరిష్కారం, ప్రాంతాల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. అధికారాలు చేపట్టే బూర్జువా పార్టీలు ఏవైనప్పటికీ ప్రజల పక్షాన నిలిచి ప్రతిపక్ష పాత్ర పోషించే పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అన్నారు. ఈ పార్టీకి ప్రజలే అండదండ, ఆర్థిక వనరన్నారు. ఏడాదికోమారు వారిచ్చే చిరు ఆర్థిక సహాయమే తమ పార్టీకి కొండంత బలమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన అజెండా అన్నారు, ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రహ్మాన్ (బుజ్జి), కొయ్యూరు మాజీ సర్పంచ్ ఇరువాడ రాజు, పార్టీ నాయకులు పోత్తూరు చిన్నారావు, గొల్లోరి కామేశ్వరరావు, సీదరి రాంబాబు, పాటుకూరి కామేశ్వరరావు, పార్టీకి చెందిన ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# దారకొండ ఘాట్ రోడ్ లో పెద్దపులి సంచారం





పరిసర గ్రామాలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 12:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ధారలమ్మ ఘాట్ రోడ్ లో సప్పర్ల – దారాలమ్మ తల్లి ఆలయం మధ్యలోని రెయిన్ గేజ్ వద్ద ఆదివారం ఉదయం ఆరు గంటల పది నిమిషాలకు డొంకరాయి నుండి పాడేరు వెళ్తున్న పాడేరు ఆర్టీసీ డిపో బస్సు కు పెద్దపులి తారసపడింది.బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు కాస్త కంగారు పడినప్పటికీ డ్రైవర్ అలర్ట్ అయి బస్సును ఆపేశారు.ప్రయాణికులందరూ బస్సు కిటికీలు వేసుకున్నారు. బస్సుకు తారసపడిన పెద్దపులి ఎటువైపు తప్పుకోవాలో తెలియక కొంత సమయం అటు ఇటు పరుగులు తీసి పెద్దపులి కొండ వైపుకు పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులైన ప్రయాణికులు తెలిపారు. విషయం తెలుసుకున్న సీలేరు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ అధికారి చిట్టపులి సింహాచలం పడాల్ తన సిబ్బందితో ధారలమ్మ తల్లి ఘాట్ రోడ్ నుండి రెయిన్ గేజ్ వరకు పులి ఆచూకీ కోసం గాలించారు.రెయిన్ గేజ్ వ్యూ పాయింట్ నుండి కొండవైపు పోయినట్లు పెద్దపులి అడుగుల ద్వారా గుర్తించారు. వెంటనే పరిసర గ్రామాలైన ధర్మాపురం,ధారాపురం, పట్టమర్రి,రెయిన్ గేజ్ గ్రామాల గిరిజనులకు అప్రమత్తంగా ఉండాలని,ఒంటరిగా తిరగవద్దని సూచించారు. అలాగే దారకొండ వారపు సంతలో అటవీ శాఖ సిబ్బంది పులి సంచరిస్తుందని మైకుల ద్వారా తెలియపరిచారు. మనకు పెద్ద పులులు లేవని, ఒడిస్సా లేదా తూర్పుగోదావరి ప్రాంతం నుండి వచ్చి ఉంటుందని డి ఆర్ ఓ మీడియాకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పూడి వివేకానంద రావు,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రీమల రాకేష్ కుమార్,బేస్ క్యాంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మహిళా నైపుణ్యానికి ప్రతీకలు ముగ్గులు :- ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





- ఉత్సాహంగా సాగిన దక్షిణ నియోజకవర్గం ముగ్గుల పోటీలు
- నియోజకవర్గం నలుమూలల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జనవరి 12:** సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేసిన నగర సీపీ సంకబ్రత బాగ్చి, ఆర్డీవో శ్రీ లేఖ

దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు వేడుకలు భాగంగా వన్ టౌన్ ప్రధాన రహదారి పై ముగ్గుల పోటీలలో నిర్వహించారు. ప్రథమ బహుమతి శ్రీమతి లక్ష్మి దేవికి 50 వేలు అందజేసిన సీపీ

రెండవ బహుమతి గెలుపొందిన మంగా గారికి 30 వేలు అందజేసిన ఆర్డీవో.

తృతీయ బహుమతి గెలుపొందిన పద్మావతి 20 వేలు అందజేసిన ఎమ్మెల్యే

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూముగ్గులు పోటీలు మహిళల్లో సృజనాత్మక శక్తిని పెంపొందిస్తుందన్నారు.

ముగ్గుల పోటీలలో పాల్గొన్న 350 మందికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

మహిళల్లో ఉన్న సమర్థత , నైపుణ్యానికి గొప్ప నిదర్శనమని , మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని , మహిళ అత్యంత శక్తివంతులని. కార్యక్రమంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ నియోజకవర్గంలో భారీ ఎత్తున ముగ్గులు పోటీలు నిర్వహించిన ఎమ్మెల్యే వంశీ పలువురు ధన్యవాదాలు తెలియజేశారు..కార్యక్రమంలో కార్పొరేటర్ లు, కూటమి శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు....



# బోడిపుట్టులో వాలీబాల్, డ్యాన్స్ పోటీలు నిర్వహించబడును

సుజనకోట ఎంపిటిసి మజ్జి సుబ్బలక్ష్మి




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 12.** మండలంలో గల సుజన కోట పంచాయతీ, బోడీపుట్టు గ్రామంలో సంక్రాంతి సంబరాలు పురస్కరించుకుని వాలీబాల్, డ్యాన్స్ పోటీలు నిర్వహిస్తామని సుజనకోట ఎంపిటిసి సుబ్బలక్ష్మి తెలిపారు. ఆదివారం ఆమె పాత్రికేయులకు విడుదల చేసిన ప్రకటనలో సోమవారం ఉదయం నుండి వాలీబాల్ పోటీలు ఉంటుందని, మంగళవారం డ్యాన్స్ పోటీలు, మధ్యాహ్నానికి భజన పోటీలు ఉంటాయన్నారు. వాలీబాల్ పోటీలకు ఫీజు 600రూ.. డ్యాన్స్ పోటీలకు సింగిల్ డ్యాన్స్ 50, గ్రూప్ డ్యాన్స్ వంద రూపాయలుగా ఉంటుందని, భజన పోటీల ఫీజు 250 రూపాయలు ఉంటుందన్నారు. ఆసక్తి గలవారు 93470 82223 నంబర్ కు సంప్రదించి పేరు నమోదు చేసుకోని పోటీలకు హాజరవ్వాలని తెలిపారు.

# ఏఐవైఎఫ్ 22వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

22వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**పెందుర్తి, పెన్ పవర్, జనవరి 12 :** శ్రీకాకుళం జిల్లాలో 6,7,8,9, తేదీలలో జరిగే అఖిల భారత యువజన సమాఖ్య (ఏ.ఐ.వై.ఎఫ్ )22వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు కెంగువ అచ్యుతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వై. రాంబాబు కోరారు. ఆదివారం సుజాతానగర్ దరి గిరిప్రసాద్ నగర్ -2 కాలనిలో గల భగత్ సింగ్ భవన్ లో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. నిరుద్యోగ సమస్యలపై,కల్తీ ఆహారం, సమాజంలో అనేక సమస్యలపై నిరంతరం ఏఐవైఎఫ్ పోరాడుతుందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేసి తద్వారా దేశ యువత భవిష్యత్తును నిర్వీరం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యా, ఉపాధి, కల్పన కొరకు విద్యార్థులు యువత పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలో జరిగే ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 6 తేదీన శ్రీకాకుళంలో వేలాదిమంది యువతతో ర్యాలీ, భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మొదటి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తామని చెప్పి నేటికీ కూడా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ అయింది చేయలేదని, రాష్ట్రంలో ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్నిటినీ భర్తీ చేయాలని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు తరుణ్, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప, జనవరి 12 : పెన్ పవర్ డెస్క్.:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సుపరిపాలనలో ఆకాంక్షిత జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లాలో.. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్నందుకు సంతోషంగా ఉందని.. ఈ సంక్రాంతి పండుగ జిల్లా ప్రజలకు మరిన్ని శుభాలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. భోగి మంటల వెచ్చటి వెలుగులు పరిపూర్ణమైన ఆరోగ్యాన్ని ప్రసాదించాలని... మకర సంక్రాంతి కాంతులతో ప్రతీ ఇల్లు సంక్షేమ,. సౌభాగ్యాలతో శోభాయమానంగా వెలుగొందాలని.. కనుమ కాంతులతో పల్లెసీమలు.. పశుసంపద, వ్యవసాయ, ఉద్యాన పంటలతో సుభిక్షంగా కలకళలాడాలని ఆకాంక్షిస్తూ... ఆదివారం జిల్లా కలెక్టర్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయాధారిత జీవనం సాగించే తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉందని, కొత్త పంటలు చేతికందిన రైతులు, ఇంటినిండా ధాన్య సిరుల సంపదల మధ్య ఆనందంగా జరుపుకునే పండుగే ఈ సంక్రాంతి అన్నారు. సనాతన సంప్రదాయాలను గుర్తుకు తెచ్చి, అల్లుళ్ళు, బంధుమిత్రులతో సరదాగా చేసుకునే పండుగే సంక్రాంతి అన్నారు. ఈ ఏడాది ప్రకృతి అన్నివిధాలా కరుణించి.. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి.. సిరుల పంటలు పండాలన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, అందరి భాగస్వామ్యంతో అభివృద్ధిలో జిల్లా ముందడుగు వేయాలని ఈ సందర్భంగా వారు అభిలషించారు.

## శ్రీవారి హుండీకే కన్నం పెట్టిన ఉద్యోగి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడనేది సామెత. కానీ, తిరుమల శ్రీవారి ఆలయ విజిలెన్స్ ఇంటి దొంగను పట్టుకుని శభాష్ అనిపించుకున్నారు. శ్రీవారి హుండీలోని 100 గ్రాముల బంగారు బిస్కెట్ ను దొంగిలించిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్యను చాకచక్యంగా పట్టుకుని బంగారాన్ని రికవరీ చేశారు.

తిరుమల శ్రీవారి ఆలయం హుండీ దొంగతనం కలకలం రేపింది. ఆగ్రిగోస్ అనే సంస్థ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో ట్రాలీ డ్రైవరుగా పనిచేస్తున్న పెంచలయ్య 100 గ్రాముల బంగారు బిస్కెట్ ను దొంగిలించి అడ్డంగా బుక్కయ్యాడు. శనివారం రాత్రి బంగారు బిస్కెట్ ను దొంగిలించిన పెంచలయ్య ట్రాలీ పైపులో బిస్కెట్ ను దాచాడు. విజిలెన్స్ తనిఖీల్లో పైపులో బంగారు బిస్కెట్ ఉందని పసిగట్టి వెంటనే అదుపులోకి తీసుకుని విచారించారు. ఆదివారం తిరుపతి పోలీసులకు అప్పగించడంతో నిందితుడిని అరెస్టు చేసి దొంగతనం కేసు నమోదు చేశారు. థర్డ్ పార్టీ ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పెంచలయ్య పనిచేస్తున్నాడు. పరకామణి వద్దకు ట్రాలీ ద్వారా హుండీలను తీసుకువెళ్లడం నిందితుడి విధి. శనివారం కూడా పరకామణి విధుల్లో ఉన్న నిందితుడు హుండీలను తీసుకువెళుతుండగా, విజిలెన్స్ తనిఖీ చేసింది. ట్రాలీ పైపులో బంగారు బిస్కెట్ ఉన్నట్లు గుర్తించింది. ఈ సంఘటనతో టీటీడీ అధికారులు ఉలిక్కిపడ్డారు. నిందితుడు ఒక్కటే ఈ నేరానికి పాల్పడ్డాడా? అతడికి ఎవరైనా సహకరించారా? అని పోలీసులు విచారిస్తున్నారు. ఇంతకుముందు ఇలాంటి దొంగతనాలు ఏమైనా చేశాడా? అని ఆరా తీస్తున్నారు. పరకామణి చుట్టుపక్కల చాలా నిఘా ఉంటుంది. సీసీ కెమెరాలతోపాటు విజిలెన్స్ అధికారులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటారు. అలాంటి చోట ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చేతివాటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిందితుడు ఒక్కడే ఇంతటి పని చేయగలడని ఎవరూ నమ్మడం లేదు. అతడికి సహకరించిన వారిని పట్టుకోవాలని శ్రీవారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

## గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తే కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకం తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** రోడ్డు ప్రమాదానికి గురై.. గాయపడిన వారిని గంట వ్యవధిలో ఆసుపత్రికి తరలించే పెద్ద మనసున్న వారికి కేంద్రం ఒక ప్రోత్సాహకాన్ని అమలు చేస్తుంది. నిజానికి ఈ విషయం గురించి చాలామందికి తెలీదు. రోడ్డు మీద ప్రమాదానికి గురై.. తీవ్ర గాయాలైన వారిని అలానే రోడ్డు మీద వదిలేసే వారు.. లేదంటే వీడియోలు.. ఫోటోలు తీసే వారే తప్పించి.. వారికి అప్పుడు అవసరమైన సాయాన్ని అందించేవారు తక్కువ మంది ఉంటారు. కొందరికి అలా చేయాలన్న ఆలోచన ఉన్నప్పటికి.. పోలీసులు.. కేసులు అన్న భయంతో వెనకడుగు వేస్తుంటారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని గోల్డెన్ అవర్ (ప్రమాదం జరిగిన గంట లోపు) ఆసుపత్రికి తరలిస్తే బతికేందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 108 అంబులెన్స్ సర్వీసు ఉన్నప్పటికీ.. ప్రమాదం జరిగిన వెంటనే దగ్గర్లోని ఆసుపత్రికి తరలిస్తే.. ఆ వ్యక్తి ప్రాణాలు పోకుండా నిలిపే వీలుంది. ఈ నేపథ్యంలో అలా సాయం చేసే పెద్ద మనసున్న వారిని ప్రోత్సహించటంతో పాటు.. అలాంటి వారికి అనవసరమైన కేసులు.. న్యాయపరమైన చిక్కుల్లో చిక్కుకోకుండా ఉండేందుకు మూడేళ్ల క్రితం కేంద్రం ఒక పథకాన్ని తీసుకొచ్చింది. బ్యాడ్ లక్ ఏమంటే.. ఈ పథకంపై పెద్దగా ప్రచారం లేకపోవటంతో.. దీని గురించి ప్రజల్లో అవగాహన లేకుండా పోయింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని రక్షించి.. ఆసుపత్రికి తరలించే వారిని గుర్తించి.. వారికి ప్రోత్సాహాకాన్ని అందించే ఈ పథకం పేరు.. “గుడ్ సమరిటన్”. ఈ పథకంలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలిస్తే.. ఈ పథకం కింద రూ.5వేల నగదుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందిస్తారు. ఏడాది వ్యవధిలో ఎక్కువ మందిని కాపాడిన పది మందికి ఏటా రూ.లక్ష చొప్పున ప్రోత్సాహాన్ని అందిస్తారు. కేంద్రం తీసుకొచ్చిన ఈ పథకం 2026 మార్చి 31 వరకు అమల్లో ఉండనుంది. ప్రమాదం బారిన పడి..వారిని వెంటనే (గంట లోపు) ఆసుపత్రికి తరలించిన తర్వాత.. స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే.. స్టేషన్ అధికారిక లెటర్ ప్యాడ్ మీద ‘ప్రాణదాత’ అంటూ సేవ్ చేసిన వారి పేరు.. చిరునామాతో పాటు.. వారు చేసిన సాయాన్ని ధ్రువీకరిస్తూ లేఖ ఇస్తారు. ఆసుపత్రి వర్గాలు సైతం ప్రాణదాత వివరాల్ని ధ్రువీకరిస్తూ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందిస్తాయి. అనంతరం పోలీసులు ఆ వివరాల్ని పరిశీలించి.. జిల్లాస్థాయి అప్రైజల్ కమిటీకి పంపుతారు. అక్కడి నుంచి ప్రాణదాతకు ప్రోత్సహం అందించాలని జిల్లా స్థాయి అప్రైజల్ కమిటీకి పంపుతారు. అక్కడి నుంచి ప్రాణదాతకు ప్రోత్సాహం అందించాలంటూ రాష్ట్ర రవాణా కమిషనర్ కు సిఫార్సు చేస్తారు. ఆపై.. సంబంధిత వ్యక్తికి రవాణా శాఖ అతడి బ్యాంక్ ఖాతాలో రూ.5వేలు జమ చేయటంతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేస్తారు. ఒక వ్యక్తి ఏడాదిలో గరిష్ఠంగా ఐదుసార్లు ఈ అవార్డు పొందే వీలుంది. ఇలా సాయం చేసే వారికి ఎలాంటి వేధింపులు.. నిర్బంధం లాంటి వాటి నుంచి గుడ్ సమరిటన్ చట్టం రక్షణ కల్పిస్తుంది. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చిన వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోవచ్చు. వ్యక్తిగత వివరాల్ని సైతం ఇవ్వాల్సిన అవసరం లేదు. బాధితుడి చికిత్స కోసం ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఇలా ఆసుపత్రికి తీసుకెళ్లిన వారు పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సి ఉంటుందన్నది కూడా ఉత్త అపోహ మాత్రమే. అంబులెన్సుకు సమాచారం అందించి.. బాధితుల్ని ఆసుపత్రికి వెళ్లేలా చేసినా.. పోలీసుల నుంచి ఎలాంటి ఇబ్బంది ఉండదని పోలీసు ఉన్నతాధికారులు సైతం స్పష్టం చేస్తున్నారు. ఇంకెందుకు ఆలస్యం.. మనం కూడా గుడ్ సమరిటన్ అవుదాం. దానికి ముందు.. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకూడదని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# పవన్ పోటీ స్టేట్మెంట్స్...అలెర్ట్ కావాల్సిందేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ఈసారి చంద్రబాబు ప్రభుత్వం అని ఎవరూ అనడం లేదు. ఆ మాటకు వస్తే ఎన్డీయే ప్రభుత్వం అని బాబు పదే పదే చెబుతున్నారు. దాని వెనక ఆయన మార్క్ వ్యూహాలు ఉన్నాయి. మరి ఆ వ్యూహాలతో పాటు ఇబ్బందులూ ఉన్నాయి. కూటమి అంటే మూడు పార్టీల కలయిక. మూడు పార్టీల అధినాయకత్వాలు వేరు. వారంతా టీడీపీ కూటమి అధినేత ప్రభుత్వ సారధి బాబు మాటలు వింటారా అంటే సంకీర్ణ ధర్మం అయితే పాటించాల్సి ఉంటుంది. మూడు కాదు పాతిక పార్టీలు కలసిన ప్రభుత్వాన్ని ఒకనాడు ఢిల్లీలో వాజ్ పేయ్ ప్రధానిగా నాయకత్వం వహించి నడిపారు. ఆనాడు కూడా ఏ ఒక్క పార్టీ స్వతంత్రించి ప్రధానికి భిన్నంగా విధాన ప్రకటన అయితే చేయలేదు. ఇక కేంద్రంలో ఈసారి నరేంద్ర మోడీ ప్రభుత్వం మరో రెండు పార్టీల బలం మీద ఆధారపడి పాలన చేస్తోంది. అయినా మోడీ పాలనలో ఏ మిత్ర పక్షమూ జోక్యం చేసుకోవడం లేదు, ఎవరూ కూడా సాహసించి సలహాలు అయితే ఇవ్వడంలేదు. కానీ ఏపీలో మాత్రం భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని తెలుగుదేశం పార్టీ శ్రేయోభిలాషి అయిన అనుకూల మీడియా అంటోంది.

ముఖ్యమంత్రికి పోటీగా ఉప ముఖ్యమంత్రి కూడా విధానపరమైన ప్రకటనలు చేస్తున్నారని దాంతో అధికారులు ఎవరి మాట వినాలో తెలియక గందరగోళం పడుతున్నారు అని అనుకూల మీడియా ఎత్తి చూపుతోంది. లేటెస్ట్ గా చూస్తే తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఎపిసోడ్ లో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు అక్కడికి వెళ్ళి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ బాధితులను కలసి ఓదార్చారు. అనంతరం టీటీడీ భవనంలో జరిగిన సంఘటన మీద సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బాధ్యులైన వారిపై చర్యలు ఉంటాయని విచారణ కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. అయితే సీఎం హోదాలో బాబు ఇచ్చిన ప్రకటనకు భిన్నంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వేరేగా ప్రకటనలు ఇచ్చారు. అసలు ఆయన వేరేగా పర్యటన చేశారు. వేరేగా మీడియా మీటింగ్ పెట్టారు. అలాగే బాధ్యులుగా టీటీడీ ఛైర్మన్, ఈవో జేఈవో లను ముందు పెట్టారు. ఇలా బాబు ఒకటి చెబితే పవన్ మరొకటి చెప్పారు. దీంతోనే చర్చ మొదలైంది. దానికే అనుకూల మీడియా పట్టుకుంది. నిజానికి ఉప ముఖ్యమంత్రి అని అంటున్నా రాజ్యాంగంలో ఉప ముఖ్యమంత్రి అన్నది లేదని ప్రత్యేక అధికారాలు అంతకంటే లేవని కూడా అంటోంది. పవన్ సైతం ఒక మంత్రి మాత్రమే అని పేర్కొంది. ముఖ్యమంత్రి వెంట మంత్రులు అంతా వెళ్ళారని పవన్ జనసేన అధినేత హోదాలో ప్రత్యేకంగా బాధితులను పరామర్శ చేయవచ్చునని కానీ అదే సమయంలో ఆయన విధాన పరమైన ప్రకటనలు చేయడమ ఎందుకు అన్నట్లుగా ప్రశ్నించింది.

ఇది సంకీర్ణ ధర్మానికి ఇబ్బంది అవుతుందని కూడా పేర్కొంది. కూటమి ఐక్యంగా ఉండాలీ అంటే ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఇద్దరూ చర్చించుకుని ఒకే మాట మీద ఉండాలని సూచించింది. ఈ విషయంలో పవన్ కొంత స్వతంత్రించి మాట్లాడుతున్న తీరు వల్ల ఫ్యూచర్ లో సమస్యలు వస్తాయని అంతిమంగా అది రాష్ట్రానికి నష్టం చేకూరుస్తుందని కూడా పేర్కొంది. మొత్తానికి చూస్తే పవన్ కళ్యాణ్ ఇచ్చిన స్టేట్మెంట్స్ మీదనే అనుకూల మీడియా అలెర్ట్ చేసింది. నిజానికి అనుకూల మీడియా చెప్పినది అందరికీ తెలిసిందే. రాజ్యాంగం ప్రకారం ఉప ప్రధాని ఉప ముఖ్యమంత్రులు అని ఉండరు మంత్రిగానే వారు ప్రమాణం చేస్తారు. ఇక ప్రధాని ముఖ్యమంత్రి కే విశేష అధికారాలు ఉంటాయి. వారే కీలక ప్రకటనలు చేస్తారు. విధానపరమైన నిర్ణయాలను వారే తీసుకుంటారు. పవన్ మిత్ర పక్షంగా ఉన్నారు. ఆయన ఏమైనా ప్రభుత్వ లోపాలను చెప్పాలీ అంటే నాలుగు గోడల మధ్యనే వివరించవచ్చు అన్న సూచనలు వస్తున్నాయి. కానీ పవన్ మాత్రం గతంలో హోం మంత్రిని విమర్శించిన సందర్భంలో కానీ ఇపుడు తిరుపతి తొక్కిసలాట ఘటన కానీ ఈ మధ్యలో కాకినాడ సీజ్ ది షిప్ ఉదంతాల్లో కానీ కొంత స్వేచ్ఛగానే వ్యవహరిస్తున్నారు. అయితే ఇవన్నీ కూటమి ప్రభుత్వం మీదనే ప్రభావం చూపిస్తాయన్నట్లుగా టీడీపీ అనుకూల మీడియా రాసుకొచ్చింది. మొత్తానికి ఒక విలువైన సూచనను కూటమి పెద్దలకు ఇస్తున్నట్లుగా ఇదంతా ఉంది. మరి దీని మీద ఎవరు ఎలా రెస్పాండ్ అవుతారో చూడాల్సి ఉంది.

# కార్చిచ్చుతో అమెరికాలో రాజకీయ రచ్చ



**హైదరాబాద్ పెన్ పవర్:** కష్టం వచ్చినప్పుడు చేయి.. చేయి కలపాలి. కష్టం నుంచి బయటకు వచ్చేందుకు ఉన్న అన్ని మార్గాలు అన్వేషించాలి. అవకాశం ఉన్న వనరుల్ని ఒక చోటుకు తీసుకొచ్చి సమస్యను పరిష్కరించే అంశం మీద ఫోకస్ చేయాలే తప్పించి.. గుడ్డు మీద ఈకలు పీకిన చందంగా.. దరిద్రపుగొట్టు రాజకీయాన్ని కష్ట సమయంలో తీసుకురాకూడదు. ఈ తీరు మన దేశ రాజకీయాల్లోనే కాదు.. అమెరికాలోనూ లేదన్న విషయం తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాల్ని చూస్తే అర్థమవుతుంది. మనకు మాదిరే ఏదైనా విపత్తు విరుచుకుపడిన వేళలో.. ప్రజలకు చేయాల్సిన సహాయక చర్యలు.. ప్రభుత్వానికి అండగా నిలవటం.. చేయి చేయి కలపి.. సమస్య తీవ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలి. కానీ.. అమెరికాలో ఇప్పుడు అందుకు భిన్నమైన వాతావరణం ఉంది. గడిచిన కొద్ది రోజులుగా అమెరికాలోని లాస్ ఏంజెలిస్ ను కమ్మేసిన కార్చిచ్చుతో జరుగుతున్న నష్టం అంతా ఇంతా కాదు. ఇప్పటివరకు ఉన్న అంచనాల ప్రకారం దగ్గర దగ్గర రూ.15 లక్షల కోట్లుగా చెబుతున్నారు. దీనికి తోడు వేలాది విలాసవంతమైన ఇళ్లు మంటల్లో కాలిపోగా.. వేలాది ఎకరాల విస్తీర్ణం అగ్నికి ఆహుతై.. ఇప్పుడా ప్రాంతం మొత్తం దుమ్ముధూళితో మసకబారిపోయిన పరిస్థితి. ఇదిలా ఉండగా.. ఇప్పుడు దరిద్రపుగొట్ట రాజకీయం ఎంట్రీ ఇచ్చింది. కార్చిచ్చు తీవ్రత పెరగానికి కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసోమ్ కారణమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కాబోయే దేశాధ్యక్షుడు ట్రంప్. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసిన గావిన్ ఒక కౌంటర్ లేఖను విడుదల చేశారు. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్ని ట్రంప్ పర్యటించాలని.. బాధితుల్ని పరామర్శించాలన్నారు.

ఈ విషాదాన్ని రాజకీయం చేయొద్దన్న ఆయన.. తప్పుడు సమాచారం వ్యాప్తి చేయొద్దని ట్రంప్ కు చురకలు అంటించారు. ఆరేళ్ల క్రితం ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఈ తరహా ఘటన చోటు చేసుకుందని.. అప్పట్లో ఆయన పరామర్శించిన విషయాన్ని గుర్తు చేశారు. కాలిఫోర్నియా కష్టంలో ఉంటే.. రాజకీయం చేయటం సరికాదన్నారు. కార్చిచ్చు వేళ.. బైడన్ సైతం సత్వరమే స్పందించారన్నారు. అయినప్పటికి ట్రంప్ మాత్రం తన నోటికి పని చెప్పటం మాత్రం అపట్లేదు. కాలిఫోర్నియా గవర్నర్ డెమొక్రటిక్ కాగా.. ట్రంప్ రిపబ్లికన్ అన్న విషయం తెలిసిందే.

దీంతో.. తన రాజకీయ ప్రత్యర్థిని ఇరుకున పడేలా ట్రంప్ తన నోటికి పని చెబుతున్నారు. దీనికి తగ్గట్లే ట్రంప్ తాజా వ్యాఖ్యలు ఉండటం గమనార్హం. వైట్ హౌజ్ నుంచి బైడెన్ వెళ్లిపోయే ముందు.. తనకు మిగిల్చింది కాలిఫోర్నియా కార్చిచ్చు అంటూ నోరు పారేసుకున్నారు ట్రంప్. ఇదిలా ఉంటే..కార్చిచ్చు నేపథ్యంలో కాలిఫోర్నియా గవర్నర్ గావిన్ న్యూసమ్ తో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఫోన్ లో మాట్లాడారు. అమెరికా కెనడాలు ఇరుగుపొరుగు దేశాలు మాత్రమే కాదు.. అంతకు మించి.. కష్టకాలంలో మేం స్నేహితులమనే విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నా అంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్టు ఆసక్తికరంగా మారింది.

# సెల్ఫీ తీసుకుంటూ వెనక్కి నడుస్తూ 5గురు చనిపోయారు



**హైదరాబాద్ పెన్ పవర్:** పండుగకు కాస్త ముందుగా చోటు చేసుకున్న విషాదం.. పలు కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. హైదరాబాద్ మహానగరానికి చెందిన కుర్రాళ్లు శనివారం సెలవు కావటంతో.. సరదాగా కొండపోచమ్మ సాగర్ డ్యాంలోకి దిగి.. సెల్ఫీల కోసం వెనక్కి నడుస్తూ మునిగిపోయిన దారుణం చోటు చేసుకుంది. సిద్దిపేట జిల్లాలో చోటు చేసుకున్న ఈ విషాద ఉదంతంలో ఏడుగురు స్నేహితుల్లో ఐదుగురు మృత్యువాత పడ్డారు. మిగిలిన ఇద్దరు ప్రాణాలతో బయటపడ్డారు. ముషీరాబాద్ ప్రాంతానికి చెందిన జతిన్.. మిర్గానిక్.. ధనుష్.. లోహిత్..దినేష్.. తాయిలు.. మహమ్మద్ ఇబ్రహీం ఏడుగురు మంచి స్నేహితులు. శనివారం వీకెండ్ కావటంతో ఉదయం 8 గంటల వేళలో టూవీలర్ వాహనాల మీద ఈ ఏడుగురు స్నేహితులు ముషీరాబాద్ నుంచి బయలుదేరారు. టూవీలర్ల మీద కొండపోచమ్మ జలాశయం సందర్శనకు వెళ్లిన వారు.. ఒక్కొక్కరుగా నీటిలోకి దిగి స్నానాలు చేస్తున్నారు. ఫోటోలు.. వీడియోలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి ఒక్కొక్కరుగా గల్లంతయ్యారు. మహమ్మద్ ఇబ్రహీం.. మిర్గానిక్ లు ఇద్దరు ప్రాణాలతో బయటపడగా.. మిగిలిన వారు గల్లంతయయారు. జరిగిన ఉదంతంపై పోలీసులకు సమాచారం ఇవ్వటంతో.. ఘటనాస్థలానికి వారు చేరుకున్నారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టగా.. ఐదు మృతదేహాలను వెలికి తీశారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. మరణించిన ఐదుగురిలో ధనుష్.. లోహిత్ ఇద్దరు అన్నదమ్ములు కావటం గమనార్హం. వీరిద్దరు భోలక్ పూర్ డివిజన్ లోని ఇందిరానగర్ లో నివసిస్తూ ఉంటారు. వీరి తండ్రికి ఫోటో స్టూడియో ఉంది. ఆయనకు ఒక కుమార్తె.. ఇద్దరు కుమారులు. చేతికి వచ్చిన కొడుకులు ఇద్దరూ..ఈ రకంగా మృత్యువాత పడటం మింగుడుపడనిదిగా మారింది. బన్సీలాల్ పేటకు చెందిన చీకట్ల దినేశ్వర్ ఇంజనీరింగ్ చదువుతుండగా.. అత్తాపూర్ లోని ఎస్పీ నగర్ కు చెందిన సాహిల్.. ఖైరతాబాద్ కు చెందిన జతిన్ డిప్లొమా చదువుతున్నాడు. జలాశయంలోకి దిగిన తర్వాత.. లోహిత్.. ధనుశ్.. దినేశ్వర్.. జతిన్ లు ఫోనో లో సెల్ఫీలు తీసుకుంటూ నీటిలోకి వెనక్కి నడుస్తూ లోతులోకి జారారు. రక్షించాలని ఆర్తనాదాలుచేశారు. వీరి పరిస్థితిని గుర్తించిన సాహిల్ వారిని కాపాడేందుకు వెళ్లడంతో వారు గట్టిగా పట్టుకున్నారు. తమను సేవ్ చేయాలని 20 నిమిషాల పాటు సాహిల్ అరిచినా ఎవరూ రాలేదు. ఇదిలా ఉండగా.. మిగిలిన ఇద్దరు భయంతో ఏడుస్తూ పరుగుతీసి..అక్కడ చేపలు పడుతున్న వారికి సమాచారాన్ని ఇచ్చి.. వారిని తీసుకొచ్చే లోపే.. ఐదుగురునీట మునిగారు. ఈ దుర్ఘటన గురించి సమాచారం అందినంతనే పోలీసులు రాగా.. కాసేపటికే సిద్దిపేట సీపీ అనూరాధ జలాయశయంవద్దకు వచ్చారు. గల్లంతైన వారి కోసం 20 మంది గజ ఈతగాళ్లను.. బోటను తెప్పించి గాలింపు చేపట్టారు. ఈ ప్రక్రియ మొత్తం మధ్యాహ్నం 1.30 గంటలకు మొదలుకాగా.. రాత్రి 7.30 వరకు సాగాయి. ఆ తర్వాత వారిని గుర్తించారు. ఈ విషాద ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ఈ తరహా ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపట్టాలంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఉదంతం షాక్ కు గురి చేస్తోంది. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆరఎస్ సీనియర్ నేత కేటీఆర్, హరీశ్ మొదలుకొని.. పలువురు ప్రముఖులు తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రమాదాలు రిపీట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# బీసీసీఐ రివ్యూ మీటింగ్.. రంజీ ట్రోఫీ ఆడనున్న కోహ్లీ, రోహిత్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు కష్టకాలం నడుస్తుంది. ఇప్పటికే టీ20 ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ దిగ్గజ ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్ లో ఘోరంగా విఫలమవుతున్నారు. ముఖ్యంగా ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా నిరాశపరిచారు. రోహిత్ ఆడిన ఐదు ఇన్నింగ్స్ ల్లో సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యాడు. చెత్త ఫామ్ కారణంగా చివరి టెస్ట్ లో హిట్ మ్యాన్ కు చోటు దక్కలేదు. మరోవైపు కోహ్లీ ఒక సెంచరీ మినహా మిగిలిన ఇన్నింగ్స్ ల్లో విఫలమయ్యాడు. జూన్ వీరిద్దరినీ బీసీసీఐ దేశవాళీ క్రికెట్ ఆడాలని సూచిందంట. రిపోర్ట్స్ ప్రకారం బీసీసీఐ రివ్యూ మీటింగ్ లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను రంజీ ట్రోఫీ మ్యాచ్‌లు ఆడాల్సిందిగా కోరిందట. బోర్డు సమావేశంలో ఆటగాళ్లందరూ వీలు చిక్కినప్పుడల్లా దేశవాళీ క్రికెట్ ఆడాలని ఆదేశించినట్టు సమాచారం. ప్రధాన కోచ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అగార్కర్ తో పాటు ఫిజియో అనుమతిస్తే మాత్రమే ఆటగాడు దేశవాళీ మ్యాచ్‌లకు దూరంగా ఉండొచ్చు. కానీ గంభీర్ ఇటీవలే ఆస్ట్రేలియా పర్యటన తర్వాత ఆటగాళ్లందరూ దేశవాళీ క్రికెట్ ఆడాలని సూచించాడు. దీంతో కోహ్లీ, రోహిత్ ను త్వరలో రంజీ ట్రోఫీలో చూసే అవకాశం ఉంది.

2025 డబ్ల్యూటీసీ టెస్ట్ సిరీస్ ను భారత్ జూన్ నెల నుంచి ప్రారంభించనుంది. ఇందులో భాగంగా ఇంగ్లాండ్ గడ్డపై భారత్ 5 టెస్టులు ఆడనుంది. ఈ సిరీస్ రోహిత్, కోహ్లీలకు కీలకం కానుంది. ఈ సిరీస్ లో విఫలమైతే వీరి టెస్ట్ కెరీర్ దాదాపు ముగిసినట్టే. రోహిత్ శర్మ చివరిసారిగా 2016లో దేశవాళీ మ్యాచ్ ఆడగా, విరాట్ కోహ్లీ 2012 నుంచి దేశవాళీ క్రికెట్ కు దూరంగా ఉంటూ వస్తున్నాడు. 2024లో టెస్ట్ క్రికెట్‌లో కోహ్లీ, రోహిత్ సగటు 25 కంటే తక్కువగా ఉంది. జనవరి 23 నుంచి రంజీ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్ తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీ ఉండడంతో రోహిత్, కోహ్లీ ఆడడం కష్టమే.

# ట్రిపుల్ సెంచరీతో చెలరేగిన 14 ఏళ్ళ అమ్మాయి.. స్మృతి మంధాన రికార్డును బద్దలు

**హైదరాబాద్ పెన్ పవర్:** అండర్ 19 క్రికెట్ లో 14 ఏళ్ల ముంబై ఓపెనర్ ఇరా జాదవ్ వన్డేల్లో సంచలన ఇన్నింగ్స్ తో మెరిసింది. ఆదివారం( ఫిబ్రవరి 12) అండర్ 19 క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేసి ఔరా అనిపించింది. 14 ఏళ్ల ముంబై ఓపెనర్ అండర్ 19 వన్డే క్రికెట్‌లో ట్రిపుల్ సెంచరీ చేసిన తొలి భారత మహిళల క్రికెట్‌గా నిలిచి చరిత్ర సృష్టించింది. ఓవరాల్ గా 157 బంతుల్లో 346 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. మేఘాలయతో జరిగిన మ్యాచ్ లో ఘనత సాధించింది. జాదవ్ మారథాన్ ఇన్నింగ్స్‌లో ఏకంగా 42 ఫోర్లు, 16 సిక్సర్‌లు ఉన్నాయి. ఇరా జాదవ్ విధ్వంసంతో ముంబై 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 563 పరుగుల భారీ స్కోరు చేసింది. భారత మహిళా దేశీయ క్రికెట్ లో ఇదే అత్యధిక స్కోర్ కావడం విశేషం. అండర్ 19 క్రికెట్ లో ఇప్పటివరకు అత్యధిక వ్యక్తిగత స్కోర్ చేసిన భారత మహిళా స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన రికార్డును బద్దలు కొట్టింది. ఎనిమిదేళ్ల వయసులో మొదటిసారి బ్యాట్ పట్టిన 2025 డబ్ల్యూపీఎల్ వేలానికి తన పేరును నమోదు చేసుకున్నా అన్ సోల్డ్ గా మిగిలి పోయింది. జాదవ్ 220.38 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. ప్రస్తుతం జరుగుతున్న మహిళల అండర్ 19 వన్ డే ట్రోఫీలో జాదవ్‌కి ఇది రెండో మ్యాచ్. అంతకుముందు మ్యాచ్‌లో ఆమె 102 బంతుల్లో 10 ఫోర్లు, రెండు సిక్సర్లతో 88 పరుగులు చేసింది. ఇటీవలే ఓపెనింగ్ డోర్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో జాదవ్ మాట్లాడుతూ జెమిమా రోడ్రిగ్స్ తన రోల్ మోడల్ అని వెల్లడించింది.



# లిటన్ దాస్, షకీబ్‌కు నో ఛాన్స్.. ఛాంపియన్స్ ట్రోఫీకి బంగ్లాదేశ్ జట్టు ప్రకటన



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం బంగ్లాదేశ్ తమ 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఆదివారం (జనవరి 12) బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించిన జట్టులో ఆల్ రౌండర్ షకీబ్ అల్ హసన్, వికెట్ కీపర్ లిట్టన్ దాస్‌లకు చోటు దక్కలేదు. ఎన్నో సంవత్సరాలుగా బంగ్లా విజయాల్లో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్న షకీబ్ పై వేటు పడడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గత ఏడాది ఐదు వన్డేల్లో ఆరు పరుగులు మాత్రమే చేసిన లిటన్ దాస్ కు సెలక్టర్లు చోటివ్వలేదు.

పాకిస్థాన్, యూఏఈ వేదికలుగా జరగబోయే ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ జట్టుకు నజ్ముల్ హెుస్సేన్ శాంటో కెప్టెన్ గా వహరించనున్నాడు. సీనియర్ ప్లేయర్లు మహ్మదుల్లా, ముష్ఫికర్ రహీమ్‌లు జట్టులో స్థానం దక్కించుకున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ ఏ బంగ్లాదేశ్ ఉంది. భారత్, పాకిస్థాన్, న్యూజిలాండ్ జట్లు ఇదే గ్రూప్ లో ఉన్నాయి. ఈ మెగా టోర్నీలో బంగ్లాదేశ్ ఫిబ్రవరి 20 న తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఫిబ్రవరి 24 న న్యూజిలాండ్ తో.. ఫిబ్రవరి 27 న పాకిస్థాన్ తో మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.

**ఛాంపియన్స్ ట్రోఫీకి బంగ్లాదేశ్ జట్టు:**
నజ్ముల్ హెుస్సేన్ శాంటో (కెప్టెన్), మెహిదీ హసన్ మిరాజ్, సౌమ్య సర్కార్ , తంజిద్ హసన్, తాంజిద్ హృదయ్, ముష్ఫికర్ రహీమ్, మహ్మదుల్లా, జాకర్ అలీ, రిషాద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్ , పర్వేజ్ హెుస్సేన్, తంజైమ్ హసన్ షకీబ్, నసుమ్ అహ్మద్, నహిద్ రానా




# బికినీ ట్రీట్ లో శ్రేయా క్యూట్ స్మైల్

తేజస్వి మదివాడ యొక్క నక్షత్ర క్లిక్‌లు





టాలీవుడ్ లో చిన్న పాత్రలతో కెరీర్ మొదలుపెట్టిన శ్రేయా ధన్వంతరి ఇప్పుడు బాలీవుడ్ డిజిటల్ ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. తాజాగా హవాయ్ లోని వైమనలో బీచ్ లో గడిపిన తన తాజా ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకుంటూ మరోసారి నెటిజన్లను కట్టిపడేసింది. సముద్ర అలలతో ఆడుకుంటూ అందంగా సగరతీర సుందరిగా కనిపించిన శ్రేయా, కలర్ ఫుల్ బికినీలో తన ఫిట్‌నెస్ ను హైలైట్ చేస్తూ సోషల్ మీడియాలో హీట్ పెంచింది. ఈ ఫోటోల్లో ఆమె ట్రెండీ లుక్ కు తోడు ఆమె స్మైల్ కూడా అదనపు ఆకర్షణగా మారింది. “వాటర్ బేబీ” అని క్యాప్షన్ ఇచ్చి పలు ఫోటోలను షేర్ చేసిన ఆమె, ఫ్యాన్స్ నుంచి విశేష స్పందనను అందుకుంది. ట్రెండీ బికినీ లుక్ తో స్టన్నింగ్ గా మెరిసిన శ్రేయా, హవాయ్ సముద్ర తీరంలో తన మైదానాన్ని చూపించింది. సహజ సౌందర్యానికి పర్యావరణం కలిసివచ్చినట్లు ఆమె పిక్స్ చూస్తే అర్థమవుతోంది. ట్రెండీ డ్రెస్సింగ్ కి స్టైలిష్ పర్సనాలిటీ ని జోడించి ఫోటోలలో తన సొగసును కుర్రాళ్లకు ఆహ్లాదం చేస్తోంది. కెరీర్ విషయానికి వస్తే, శ్రేయా మొదట టాలీవుడ్ లో జోష్ వంటి చిత్రాలతో ప్రారంభించింది. తర్వాత “స్నేహగీతం” చిత్రంలో నటించి ప్రేక్షకులను పలకరించింది. అయితే ఈ చిత్రాలతో ఆశించిన గుర్తింపు రాకపోవడంతో ఆమె బాలీవుడ్ పై దృష్టి పెట్టింది. అక్కడ ఆమె “వై చీట్ ఇండియా” వంటి సినిమాతో మంచి పేరు సంపాదించుకుంది. ఇక వెబ్ సిరీస్ లో అయితే ఆమె తన కంటూ ఓ ప్రత్యేకమైన మార్క్ ను క్రియేట్ చేసుకుంది. “ది ఫ్యామిలీ మాన్” “స్కామ్ 1992” వంటి హిట్ ప్రాజెక్టులతో మరింత గుర్తింపు పొందిన శ్రేయా, నటనతో పాటు గ్లామర్ షోలోనూ తనదైన ముద్ర వేశారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే శ్రేయా, తరచుగా తన ఫోటోషూట్ లతో అభిమానులను అలరిస్తుంది. ఇటీవల బీచ్ లో ఫోటోలు షేర్ చేసి నెటిజన్ల మనసును దోచుకున్న ఈ సుందరి, ఫిట్‌నెస్ మరియు ఫ్యాషన్ కు సమపాళ్ళలో ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోంది. ట్యాటూ డిజైన్ ను హైలైట్ చేస్తూ, తక్కువ డ్రెస్సింగ్ తోనూ ఆకర్షణీయంగా కనిపించగల అందం ఆమె సొంతం. ప్రస్తుతం శ్రేయా నెక్స్ట్ ప్రాజెక్ట్స్ పై దృష్టి పెట్టి బిజీగా ఉంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com